రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం'
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.
రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 276 శనివారం19-10-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## పార్టీ కోసం ఆస్తులు అమ్మినా, అయినా మోసం చేసింది

-కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మంత్రి పదవి విషయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి బరస్ట్ అయ్యారు.పార్టీ కోసం ఆస్తులు అమ్ముకుని కష్టపడి పనిచేశానని పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. తనకు మంత్రి పదవి రాకుండా కొందరు అడ్డుకుంటున్నారంటూ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారికి నాతోపాటు బీజేపీ నుంచి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చి తనను పక్కనపెట్టారంటూ మండిపడ్డారు. ప్రస్తుతం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం పార్టీకి ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికే కొండా సురేఖతోపాటు కొందరి మంత్రుల మధ్య జరుగుతున్న విభేదాల నేపథ్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి.

## హైదరాబాద్‌లోని పలు ఫారెక్స్ సంస్థల్లో ఈడీ తనిఖీలు




-ఆర్బీఐ లైసెన్స్ లేకుండా సంస్థలను నిర్వహిస్తున్నారని ఫిర్యాదులు

హైదరాబాద్ నగరంలోని పలు ఫారెక్స్ సంస్థలపై ఈడీ అధికారులు దాడులు నిర్వహించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుంచి లైసెన్స్ లేకుండానే ఈ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయనే ఫిర్యాదుల మేరకు ఈ తనిఖీలు చేపట్టారు. ప్రిజమ్, గరుడ, విక్టరీ, విమల్‌నాథ్ ఫారెక్స్ సంస్థల్లో ఈడీ అధికారులు సోదాలు జరిపారు. గతంలో ఆర్బీఐ అధికారులు జరిపిన సోదాల్లో ఈ సంస్థల్లో అవకతవకలు వెలుగుచూడటంతో, ఈడీ కూడా తనిఖీలు చేపట్టింది. ఆర్బీఐ అనుమతులు

మిగతా 2లో

## స్థానిక ఎన్నికలు ఎప్పుడు.?

# రెండు వారాల్లో చెప్పండి

## ప్రభుత్వానికి, ఈసీకి తెలంగాణ హైకోర్టు ఆదేశం




హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో రెండు వారాల్లోగా స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఈసీ) ఆదేశించింది. ఈ అంశంపై ప్రభుత్వం, ఎన్నికల సంఘం కలిసి చర్చించుకుని ఒక నిర్ణయానికి రావాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు కొట్టివేయడంతో, స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎన్నికల సంఘం ఇటీవల నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈసీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా, సుప్రీంకోర్టు కూడా ఎన్నికలు నిర్వహించుకోవచ్చని చెప్పింది కదా అని హైకోర్టు గుర్తు చేసింది.దీనిపై ఎన్నికల సంఘం తరపు న్యాయవాది స్పందిస్తూ, సుప్రీంకోర్టు కేవలం మౌఖికంగా మాత్రమే చెప్పిందని, లిఖితపూర్వక ఆదేశాల్లో ఆ ప్రస్తావన లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల ఆధారంగా నోటిఫికేషన్ ఇచ్చామని, అది చెల్లకపోవడంతోనే నిలిపివేశామని వివరించారు. రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వంతో చర్చించి, స్పష్టత వచ్చిన తర్వాతే కొత్తగా నోటిఫికేషన్ జారీ చేయగలమని తెలిపారు. ఈ ప్రక్రియ కోసం కొంత సమయం అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరపు న్యాయవాదులు రెండు వారాల సమయం కోరడంతో, హైకోర్టు అంగీకరిస్తూ తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఆ లోగా ఎన్నికల తేదీలపై ఒక స్పష్టమైన నిర్ణయంతో రావాలని నిర్దేశించింది.



## భారతదేశ పురోగతికి నదులే రహదారులు

-ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ భారతదేశ నదులు కేవలం వారసత్వ చిహ్నాలు మాత్రమే కావని, అవి దేశ ప్రగతికి కొత్త రహదారులుగా మారాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. గత కొన్నేళ్లుగా దేశంలో జలమార్గాలను అభివృద్ధి చేయడం ద్వారా రవాణా, పర్యాటక రంగాలు బలోపేతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్ రాసిన ఒక ప్రత్యేక కథనాన్ని ప్రధాని శుక్రవారం తన 'ఎక్స్' సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. "వికసిత్ భారత్ నిర్మాణం దిశగా పునరుజ్జీవం పొందిన మన జలమార్గాలు ఎలా పయనిస్తున్నాయో" వివరిస్తూ సోనోవాల్ ఈ వ్యాసాన్ని రాశారు. ఒకప్పుడు మన దేశంలో నదులే ప్రధాన రవాణా మార్గాలుగా ఉండేవని, రోడ్లపై ట్రక్కుల హవా పెరగకముందే పట్నా, దిబ్రూగఢ్ వంటి ప్రాంతాల నుంచి కోల్‌కతాకు సరుకులు నదుల మీదుగానే చేరేవని సోనోవాల్ గుర్తుచేశారు. "భారత నదులే మన తొలి హైవేలు. కాలక్రమేణా రైలు, రోడ్డు మార్గాలు రావడంతో వాటి ప్రాధాన్యం తగ్గింది" అని ఆయన తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం, భారత అంతర్గత జలమార్గాల ప్రాధికార సంస్థ (ఐడబ్ల్యూఏఐ) కృషితో ఇప్పుడు నదులకు మళ్లీ పూర్వ వైభవం వస్తోందని సోనోవాల్ వివరించారు. 2014 వరకు దేశంలో కేవలం 5 జాతీయ జలమార్గాలు మాత్రమే ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 111కి పెరిగిందని, వీటిలో 32 ఇప్పటికే కార్యకలాపాలు సాగిస్తున్నాయని ఆయన వెల్లడించారు. ఈ మార్పు వల్ల తక్కువ ఇంధన వినియోగం,

మిగతా 2లో



## నేడు తెలంగాణలో బీసీ సంఘాల బంద్

-42శాతం రిజర్వేషన్ల డిమాండ్

-ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ సీఎస్

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గంలో త్వరలో జరగనున్న ఉప ఎన్నిక దృష్ట్యా అధికార యంత్రాంగం కీలక ఏర్పాట్లు చేస్తోంది. మరోవైపు.. రాష్ట్రవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల అంశంపై నిరసనలు జరుగుతున్నాయి. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ నవంబర్ 11వ తేదీన జరగనుంది. ఈ సందర్భంగా ఆ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం నామినేషన్ల

మిగతా 2లో

## మైనింగ్ లీజుల్లో వడ్డెర్లకు 15 శాతం రిజర్వేషను




-సీనరేజ్, ప్రీమియంలో 50 శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయం

-రాష్ట్ర ఖనిజ సంపదపై పూర్తిస్థాయి అధ్యయనానికి సీఎం ఆదేశం

-గనుల తవ్వకాలపై శాటిలైట్, డ్రోన్లతో పటిష్ఠ నిఘా

-పెండింగ్‌లో ఉన్న 6,500 మైనింగ్ దరఖాస్తులకు గ్రీన్ సిగ్నల్




## ఖరీఫ్ రైతులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్

-27 నుంచి కొనుగోళ్లు మొదలు

## వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి భారీ ఊరట

-ఏసీబీ కోర్టు కీలక ఉత్తర్వులు



2లో

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

-తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి కీలక సూచనలు




2లో

## 78 యంగ్ ఇండియా స్కూళ్లకు ఆమోదం

-రూ.15.600 కోట్లతో నిర్మించేందుకు నిర్ణయం



2

# మైనింగ్ లీజుల్లో వడ్డెర్లకు 15 శాతం రిజర్వేషన్లు

అమరావతి రాష్ట్రంలో వడ్డెర సామాజిక వర్గానికి ఆర్థికంగా చేయూతనిచ్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. మైనింగ్ లీజుల కేటాయింపులో వారికి 15 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అవసరమైన విధానాన్ని తక్షణమే రూపొందించాలని గనుల శాఖ అధికారులను ఆదేశించారు. సీనరేజి, ప్రీమియం వంటి చెల్లింపుల్లో వారికి 50 శాతం రాయితీ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై పూర్తి ప్రతిపాదనలు సిద్ధం చేసి, తదుపరి కేబినెట్ సమావేశంలో చర్చకు తీసుకురావాలని సూచించారు. శుక్రవారం సచివాలయంలో గనులు, భూగర్భ వనరుల శాఖ, ఉచిత ఇసుక విధానంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వడ్డెర్లకు లీజులు కేటాయించడమే కాకుండా, వారిని ఎంఎస్ఎంఈలుగా ప్రోత్సహించేలా ప్రస్తుత పాలసీలతో అనుసంధానం చేయాలని దిశానిర్దేశం చేశారు. వెనుకబడిన వర్గాలైన వడ్డెర్లకు ఆర్థిక ప్రయోజనాలు కలిగేలా లీజు కేటాయింపు విధానాన్ని రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. మైనింగ్ లీజుల కేటాయింపుతో పాటు వారు ఎంఎస్ఎంఈలుగా ఎదిగేందుకు కూడా ప్రస్తుతం ఉన్న పాలసీని అనుసంధానించాలని అన్నారు.

**ఉచిత ఇసుకతో ప్రజలకే ప్రయోజనం దక్కాలి**

ఇక, ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం ద్వారా ప్రజలందరికీ ప్రయోజనం కలగాలని సీఎం స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా ఉచిత ఇసుక సరఫరాను సమర్థవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యవస్థలో ఉన్న లోపాలను వినియోగించుకుని దుర్వినియోగం చేసే అవకాశం లేకుండా నిబంధనలు కఠినంగా అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ సీజన్ కోసం 66.5 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను నిల్వ చేశామని ప్రస్తుతం అన్ని స్టాక్ పాయింట్లలోనూ 43 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ చిట్టచివరి వ్యక్తికీ ప్రయోజనం దక్కేలా ఇసుక లభ్యత జరగాలని అన్నారు. ఇసుక లోడింగ్ తో పాటు రవాణాకు అతితక్కువ వ్యయం అయ్యేలా చూడాలని సీఎం సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ఇసుక లభ్యతపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లోని అన్ని రూట్లలో పెట్టిన సీసీ కెమెరాల నిఘాను మరింత పటిష్టం చేయాలని సీఎం సూచించారు. ఆర్టీజీఎస్ ద్వారా ఉచిత పంపిణీ విధానంపై పర్యవేక్షించాలని సీఎం అన్నారు.

**విలువ జోడింపుతోనే అదనపు ఆదాయం**

రాష్ట్రంలో లభ్యం అవుతున్న ఖనిజాల విలువపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గనుల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఖనిజాలకు విలువ జోడింపుతోనే అదనపు ఆదాయం వస్తుందని సీఎం సూచించారు. మేజర్, మైనర్ మినరల్స్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.3320 కోట్ల ఆదాయార్జనను లక్ష్యంగా పెట్టుకున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గతంతో పోలిస్తే 34 శాతం మేర అదనంగా గనుల శాఖ నుంచి ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మాంగనీస్ లాంటి మేజర్ ఖనిజాల ఉత్పత్తిలో 72 శాతానికి పైగా ఆదాయం వస్తోందని వివరించారు.దీనిపై స్పందించిన సీఎం ఏపీలో ఉన్న మినరల్ వెల్త్ విలువను అంచనా వేయాలని సూచించారు. ఒడిశా లాంటి రాష్ట్రాల్లో వాల్యూ ఎడిషన్ ద్వారా ఎక్కువగా ఆదాయాన్ని పొందుతున్నారని రూ.50 వేల కోట్ల ఆదాయం ఖనిజాల నుంచే వస్తోందని సీఎం తెలిపారు. ఏపీలోనూ అందుకు తగిన విజన్ ప్లాన్ తయారు చేసి విలువ జోడిస్తే రూ.20-30 వేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. పెండింగ్ లో ఉన్న 6500 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయాలని ఆదేశించారు.రాష్ట్రంలో గనుల తవ్వకాలకు సంబంధించి శాటిలైట్ చిత్రాలు, డ్రోన్ ఆధారిత టెక్నాలజీతో విశ్లేషించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇచ్చిన పర్మిట్లు, జరిగిన తవ్వకాలు ఎంత అనేది ఎప్పటికప్పుడు విశ్లేషించాలన్నారు. అనలటిక్స్ ను వినియోగించుకుని జరిగిన తవ్వకాలను అంచనా వేయాలన్నారు. బీచ్ శాండ్ మినరల్స్ లాంటి భార ఖనిజాల మైనింగ్ తో పాటు విలువ జోడింపు ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. అలాగే కడపలో నిర్మించనున్న స్టీల్ ప్లాంట్ కు ముడి ఇనుము ఖనిజం సరఫరా పై కూడా అధ్యయనం చేయాలని సూచించారు. ఈ సమీక్షకు గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆ శాఖ ఉన్నతాధికారులు ముఖేష్ కుమార్ మీనా, ప్రవీణ్ కుమార్, ఆర్టీజీఎస్ అధికారులు హాజరయ్యారు.

# పార్టీ కోసం ఆస్తులు అమ్మినా, అయినా మోసం చేసింది

హైదరాబాద్ మంత్రి పదవి దక్కకపోవడంతో కొంతకాలంగా అసంతృప్తితో ఉన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇటీవల పార్టీపై, ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఘాటు విమర్శలు చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీని కాపాడేందుకు తన ఆస్తులు అమ్ముకున్నానని కానీ పార్టీ తనను మోసం చేసిందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన నలుగురికి మంత్రి పదవులు ఇచ్చారని చివరికి తనతోపాటు బీజేపీ నుంచి వచ్చిన వివేక్ వెంకటస్వామికి కూడా మంత్రి పదవి దక్కిందని అన్నారు. తనను మాత్రం పక్కన పెట్టారంటూ అసహనం వ్యక్తం చేశారు.

**ఆ నలుగురికి ఇచ్చి నన్ను పక్కనపెట్టారు**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కాపాడేందుకు ఆస్తులు అమ్మినట్లు చెప్పుకొచ్చారు. అయితే పార్టీ తనను మోసం చేసిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చారని చెప్పుకొచ్చారు. తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరి మంత్రి పదవులు తెచ్చుకున్నారని అలాగే బీజేపీ నుంచి తనతోపాటే పార్టీలోకి వచ్చిన వివేక్ వెంకటస్వామికి సైతం మంత్రి పదవి ఇచ్చారని చెప్పుకొచ్చారు. తనను మాత్రం పక్కన పెట్టారంటూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రవ్యాఖ్యలు చేశారు.

**జానారెడ్డి అడ్డుకోవడం బాధగా ఉంది**

మంత్రి పదవి ఇస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి, ఇప్పుడు మాట తప్పారంటూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు.

కాంగ్రెస్‌లోని కొందరు నాయకులే తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్నారంటూ ధ్వజమెత్తారు. మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, కానీ నా మంత్రి పదవి విషయంలో కొందరు రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. గతంలో మాజీమంత్రి జానారెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. మహాభారతంలో ధర్మరాజులాగా వ్యవహరించాల్సిన జానారెడ్డి వంటి వారు ప్రస్తుతం ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారంటూ మండిపడ్డారు.నా మంత్రి పదవి విషయంలో జానారెడ్డి అడ్డుతగలడం చూసి చాలా బాధగా ఉందన్నారు. పార్టీ కోసం ఎంతో త్యాగం చేసిన తనకు అన్యాయం జరిగిందంటూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

**ఓపికతో ఎదురుచూస్తున్నా**

ఎన్నికల సమయంలో మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చారు. ఇచ్చినప్పుడు ఇవ్వండి అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా? అని నిలదీశారు. లోక్‌సభ ఎన్నికల్లో రెండోసారి హామీ ఇచ్చినప్పుడు తెలియదా? అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. 9 మంది ఎమ్మెల్యేలున్న ఖమ్మం జిల్లాకు 3 మంత్రి పదవులు ఇచ్చారు. 11 మంది గెలిచిన నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉంటే తప్పా? అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమే. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి? ఆలస్యమైనా సరే ఓపిక పడుతున్నా? అంటూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.

# నేడు తెలంగాణలో బీసీ సంఘాల బంద్

కొనసాగుతోంది. షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో ఈ నెల 21 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు తీసుకుంటారు. 22న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. 24 వరకు ఉపసంహరణకు గడువు ఉంది. నవంబర్ 11న పోలింగ్ నిర్వహించి, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరపనున్నారు. సెలవు రోజులు మినహా మిగిలిన పనిదినాల్లో నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. అభ్యర్థులు కార్యాలయంలో నేరుగా లేదా డిజిటల్ పద్ధతిలో కూడా నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించారు.

**అక్టోబర్ 18వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బంద్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ సంఘం అక్టోబర్ 18వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చింది. స్కూల్స్, కాలేజీలతో పాటు పెట్రోల్ బంక్ లు కూడా బంద్ పాటించనున్నాయి. నేడు ఒక్క మెడికల్ షాపులు మినహా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని షాపులు మూసివేయనున్నారు. ఈ నేపథ్యంలో డీజీపీ శివధర్‌రెడ్డి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా బంద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. నిఘా బృందాలు, పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీజీపీ హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు జారీ చేసిన జీవోపై హైకోర్టు అక్టోబర్ 9న స్టే విధించింది. దీనికి వ్యతిరేకంగా బీసీ సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. బీసీలు ఇప్పటికీ సామాజిక వివక్షకు గురవుతున్నారని, వారికి సమాన హక్కులు, గౌరవం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కోర్టులు బీసీలకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపిస్తూ, 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పట్టుబడుతున్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన సర్వే నిర్వహించామని కాంగ్రెస్ పేర్కొంది. బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (బీసీ జేఏసీ) ఈ బంద్‌ను నిర్వహిస్తోంది. జేఏసీ చైర్మన్, బీజేపీ రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో ఈ ఆందోళన జరుగుతోంది. ప్రజలు శాంతియుతంగా పాల్గొనాలని, దుకాణాలు, వ్యాపార సంస్థలు మూసివేయాలని కోరారు. ఆర్టీసీ బస్సులు నడపకూడదని పిలుపునిచ్చారు.

**అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ**

ఈ బంద్‌కు రాజకీయ పార్టీలు, ఎస్సీ, ఎస్టీ బీసీ సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభించింది. బషీర్‌బాగ్ నుంచి లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందకృష్ణ మాదిగ, జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, అద్దంకి దయాకర్ వంటి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 78 యంగ్ ఇండియా స్కూళ్లకు ఆమోదం

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థలో సమూల మార్పుల చేసేందుకు రెడీ అయ్యింది. ఇందుకోసం పలు కీలక సంస్కరణలు అమలు చేస్తోంది. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి మెరుగైన, నాణ్యమైన విద్యను అందించేందుకు సిద్ధమయిన ప్రభుత్వం, ఆ దిశగా అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా తాజాగా తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.

రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 78 యంగ్ ఇండియా గురుకులాలు ఏర్పాటు చ్టేసేందుకు నిర్ణయం తీసుకుంది. తెలంగాణ సర్కార్ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 78 చోట్ల యంగ్ ఇండియా గురుకుల కాంప్లెక్సులు నిర్మించాలని నిర్ణయించుకుంది. దీనిలో భాగంగా ఒక్కో కాంప్లెక్సుకు రూ.200 కోట్లు చొప్పున మొత్తం రూ.15,600 కోట్లు ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ ప్రతిపాదనలకు తాజాగా తెలంగాణ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. దీంతో పాటు గురువారం నాటి కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

తెలంగాణ ప్రభుత్వ యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. దీని కోసం భారీ స్థాయిలో నిధులు ఖర్చు చేసేందుకు సిద్ధం అవుతోంది. దీనిలో భాగంగానే 78 యంగ్ ఇండియా గురుకులాల్లో ఒక్కో కాంప్లెక్సుకు రూ.200 కోట్ల చొప్పున మొత్తం రూ.15,600 కోట్లు కేటాయించనుంది. ఆర్థికశాఖ ఇప్పటికే యంగ్ ఇండియా గురుకుల కాంప్లెక్స్ నిర్మాణాలకు అవసరమైన పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేసింది. విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి ఈ ప్రతిపాదనలను డిప్యూటీ సీఎం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమర్పించారు. గురువారం నాటి కేబినెట్ భేటీలో దీన్ని ఆమోదించారు.

**వెయ్యి పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు**

ఇదిలా ఉండగా వచ్చే విద్యాసంవత్సరం నుంచి అనగా 2025-26 విద్యా సంవత్సరం నాటికి 100 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలనే నిర్ణయానికి కూడా మంత్రిమండలి ఆమోదం తెలిపింది. పోయిన సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 250 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించగా ఈ విద్యా సంవత్సరంలో మరో 210 పాఠశాలలకు విస్తరించారు. దీంతో ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పూర్వ ప్రాథమిక పాఠశాలల సంఖ్య 460కి చేరుకుంది. వీటికి అదనంగా పీఎంశ్రీ కింద మరో 112 పాఠశాలలు కూడా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించడానికి ఆసక్తి చూపుతున్నారు.ఈ నిర్ణయం వల్ల విద్యార్థుల బాల్యదశ విద్యకు బలమైన పునాదులు పడతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పాఠశాలల వల్ల ప్రస్తుతం రాష్ట్రంలో పూర్వ ప్రాథమిక, ప్రాథమిక తరగతుల్లో విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా పెరిగిందంటున్నారు అధికారులు. అందుకే ప్రభుత్వం మరిన్ని పాఠశాలల్లో వీటిని ప్రారంభించేందుకు ఆసక్తి చూపుతుంది.

# ఆహారంలో వెంట్రుకలు- ప్రయాణికుడికి రూ.35వేలు పరిహారం చెల్లించండి'- ఎయిర్ ఇండియాకు హైకోర్టు ఆదేశం!

ఆహారంలో వెంట్రుకలు వచ్చినందుకు మద్రాస్ హైకోర్టు ఎయిర్ ఇండియాకు చీవాట్లు పెట్టింది. ఇది పూర్తిగా విమానయాన సంస్థ నిర్లక్ష్యం వల్లనే జరిగిందని వ్యాఖ్యానించింది. బాధిత ప్రయాణికుడికి రూ.35,000 పరిహారం చెల్లించాలని ఆదేశించింది.

శ్రీలంక రాజధాని కొలంబో నుంచి చెన్నైకు సుందర పరిపూర్ణం అనే ప్రయాణికుడు వస్తున్నారు. ఆ సమయంలో ఆయనకు ఎయిర్ ఇండియా స్టాఫ్ భోజనం వడ్డించారు. ఆయన సగం భోజనం పూర్తి చేసిన తరువాత అందులో వెంట్రుకలు చూసి షాక్ అయ్యారు. వెంటనే ఆయన దీనిపై విమాన సిబ్బందికి ఫిర్యాదు చేశారు. ఆ తరువాత సదరు కలుషిత ఆహారం వల్ల ఆయన అనారోగ్యం పాలయ్యారు. దీనితో ఆయన తనకు ఇవ్వబడిన కలుషిత ఆహారం గురించి చెన్నై విమానాశ్రయ అధికారులకు ఫిర్యాదు చేశారు. కానీ వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనితో సుందర పరిపూర్ణం చెన్నై అదనపు సివిల్ కోర్టులో కేసు దాఖలు చేశారు. దీనితో న్యాయస్థానం బాధిత ప్రయాణికుడికి రూ.1 లక్ష చెల్లించాలని ఎయిర్ ఇండియాను ఆదేశించింది.

మద్రాస్ హైకోర్టును ఆశ్రయించిన ఎయిర్ ఇండియా అయితే చెన్నై అదనపు సివిల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ఎయిర్ ఇండియా మద్రాస్ హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసింది. దీనిపై ఇవాళ (శుక్రవారం) జస్టిస్ బాలాజీ విచారణ జరిపారు. వాద, ప్రతివాదనల సందర్భంగా, సదరు ప్రయాణికుడికి వడ్డించిన ఆహారంలో వెంట్రుకలు ఉన్నట్లు ఎయిర్ ఇండియా అంగీకరించింది. అయితే ఇందులో తమ తప్పు ఏమీ లేదని పేర్కొంది."మా ఎయిర్ ఇండియా విమానంలో వడ్డించిన ఆహారం అపరిశుభ్రంగా ఉంది. అందుకు మేము విచారిస్తున్నాం. అయితే మా విమానంలో వడ్డించే ఆహారాన్ని చెన్నైలోని అంబాసిడర్ పల్లవ హెూటల్ తయారు చేస్తుంది. కనుక ఆ హెూటల్‌ను కూడా ఈ కేసులో చేర్చాలి. ఎందుకంటే అపరిశుభ్రమైన ఆహారానికి అదే బాధ్యత వహించాల్సి ఉంటుంది. కేవలం ఎయిర్ ఇండియా మాత్రమే దీనికి బాధ్యత వహించదు." అని ఎయిర్ ఇండియా తరఫు న్యాయవాదులు వాదించారు.

అయితే ఎయిర్ ఇండియా వాదనలను మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బాలాజీ తిరస్కరించారు. ఎయిర్ ఇండియా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తప్పును హెూటల్‌పై నెట్టడానికి ప్రయత్నించిందని అన్నారు. అందుకే బాధిత ప్రయాణికుడికి పరిహారం చెల్లించాలని స్పష్టం చేశారు. అయితే కింది కోర్టు విధించిన రూ.1 లక్ష రూపాయల పరిహారాన్ని తగ్గించి, రూ.35వేలు చెల్లించాలని ఆదేశించారు.

ఎయిర్ ఇండియాకు సంబంధించి, ఆహారంలో వెంట్రుకలు రావడం ఇదే మొదటిసారి కాదు. 2016 సెప్టెంబర్‌లో ముంబయి-న్యూయార్క్ విమానంలో వెళ్తున్న ప్రయాణికురాలికి పాసిపోయిన ఆహారాన్ని వడ్డించారు. పైగా దానిలో వెంట్రుకలు కూడా కనిపించాయి. దీనితో ఆమె జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (ఎన్‌సీడీఆర్‌సీ)కి ఫిర్యాదు చేసింది. దీనితో కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. '

## భారతదేశ పురోగతికి నదులే రహదారులు

తక్కువ కాలుష్యం, చౌకైన రవాణా వంటి ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. జలమార్గాల ద్వారా సరకు రవాణాలో అద్భుతమైన పురోగతి కనిపిస్తోందని గణాంకాలతో సహా వివరించారు. 2013-14లో కేవలం 18 మిలియన్ టన్నులుగా ఉన్న సరకు రవాణా, 2024-25 నాటికి 145 మిలియన్ టన్నులకు పెరిగిందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో 2030 నాటికి 200 మిలియన్ టన్నులు, 2047 నాటికి 250 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుందని తెలిపారు. అదే సమయంలో నదీ పర్యాటకం (రివర్ టూరిజం) కూడా వేగంగా అభివృద్ధి చెందుతోందని సోనోవాల్ అన్నారు. దశాబ్దం క్రితం కేవలం 5 క్రూయిజ్ నౌకలు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 13 జలమార్గాల్లో 25 క్రూయిజ్ నౌకలు సేవలందిస్తున్నాయని చెప్పారు. గంగా, బ్రహ్మపుత్ర, కేరళ బ్యాక్‌వాటర్స్ ఈ రంగంలో ముందున్నాయని, వారణాసి, కోల్‌కతా, పాట్నా, గౌహతి వంటి టెర్మినళ్లను ఆధునికీకరిస్తున్నామని ఆయన తన వ్యాసంలో పేర్కొన్నారు.

## వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి భారీ ఊరట

అమరావతి ఏపీలో వైసీపీ ఎంపీ పీవీ మిథున్ రెడ్డికి ఊరట లభించింది. మద్యం స్కాంలో నిందితుడిగా ఉంటూ ప్రస్తుతం బెయిల్ పై ఉన్న ఆయన చేసిన ఓ కీలక విజ్ఞప్తికి విజయవాడ ఏసీబీ కోర్టు అంగీకరించింది. అయితే కొన్ని షరతులు పెట్టింది. సీఐడీ వ్యతిరేకించినా మిథున్ రెడ్డి పిటిషన్ పై విచారణ జరిపిన ఏసీబీ కోర్టు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో వైసీపీ ఎంపీ ఊపిరిపీల్చుకున్నారు. ఈ నెల 23 నుంచి నవంబర్ 4 వరకూ విదేశీ పర్యటనకు వెళ్లేందుకు అనుమతి కావాలంటూ వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి విజయవాడ ఏసీబీ కోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. అయితే మద్యం కేసులో నిందితుడిగా ఉన్న ఆయనకు గతంలో ఇచ్చిన బెయిల్ పైనే అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న సీఐడీ సిట్ విభాగం ఈ విజ్ఞప్తినీ ఒప్పుకోలేదు. అయితే కోర్టు మాత్రం మిథున్ రెడ్డి చేసిన వాదనతో ఏకీభవిస్తూ షరతులతో అనుమతి ఇచ్చింది.

మిథున్ రెడ్డి విదేశీ పర్యటనకు అనుమతించిన ఏసీబీ కోర్టు కొన్ని షరతులు పెట్టింది ఇందులో రూ.50 వేల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. అలాగే విదేశీ పర్యటన తర్వాత తన పాస్‌పోర్టు కోర్టుకు అప్పగించాలని మిథున్‌రెడ్డిని ఆదేశించింది. దీంతో పాటు విదేశాల్లో ఎక్కడికి వెళ్తారో, ఎక్కడ ఉంటారో వివరాలు ఇవ్వాలని కూడా కోరింది. ఏపీ మద్యం కేసులో ఏ4గా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి ఈ షరతులకు అంగీరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసి అనుమతి తీసుకోనున్నారు. వైసీపీ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో మిథున్ రెడ్డి పాత్రపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఆయన సుప్రీంకోర్టు వరకూ వెళ్లినా అరెస్టు నుంచి తప్పించుకోలేకపోయారు. దీంతో ఆయన గతంలో కోర్టు ఆదేశాల మేరకు లొంగిపోవడంతో రాజమండ్రి జైలుకు రిమాండ్ పై పంపారు. అక్కడ కొంతకాలం ఉన్నాక బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవడంతో ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆ తర్వాత ఆయనకు రెగ్యులర్ బెయిల్ కూడా లభించింది.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

హైదరాబాద్ తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసి తీరాల్సిందేనని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు నేడు (అక్టోబర్ 18) రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ బంద్‌కు ప్రధాన రాజకీయ పార్టీలన్నీ మద్దతు ప్రకటించాయి. అయితే తెలంగాణ బంద్ నేపథ్యంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. నేడు వివిధ పార్టీలు తలపెట్టిన బంద్ కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని స్పష్టం చేశారు. బంద్ పేరుతో అవాంఛనీయ సంఘటనలకు గానీ, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు గానీ పాల్పడినట్లయితే చట్టం ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. నేడు చేపడుతున్న బంద్‌కు సంబంధించిన పరిస్థితులను పోలీస్ సిబ్బంది, నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాయని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. బంద్ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. సాధారణ ప్రజలకు సమస్యలు ఎదురవకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డీజీపీ స్పష్టం చేశారు.

## ఖరీఫ్ రైతులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్

అమరావతి ఏపీలో ఖరీఫ్ రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ సీజన్ లో రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన చేశారు. ఈ నెల 27 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని తెరుస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అప్పటి నుంచే కొనుగోళ్లు ప్రారంభం అవుతాయన్నారు. ఈసారి ఖరీఫ్ సీజన్ లో 51 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి వెల్లడించారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్న ఆయన ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్న అందర్నీ కలుపుకొని పనిచేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన 1674 కోట్ల రూపాయల బకాయిలను తీర్చడంలోనూ, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ మిల్లర్లకు చెల్లించవలసిన 763 కోట్ల రూపాయలు చెల్లించడం ద్వారా కూటమి ప్రభుత్వం చాలా పారదర్శకంగా పనిచేస్తుందన్నారు. బ్యాంక్ గ్యారంటీలు 1:2 ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు గాను 35 బ్యాంకు సేవలను ఉపయోగించుకోవచ్చని తెలిపారు. కొన్ని జిల్లాలలో రైస్ మిల్లుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని రియల్ టైం గవర్నెన్స్ చేసి చూపిస్తామన్నారు. సంస్కరణలలో భాగంగా వాట్సాప్ ద్వారా రిజిస్ట్రేషన్: "హాయ్" అని పంపగానే కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల నుంచి 48 గంటల్లోనే ప్రభుత్వం రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామన్నారు. రేషన్ బియ్యం స్మగ్లింగ్ అరికట్టడంలో రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి తోడుగా నిలవాలని ఆయన కోరారు. రైతు కోసం కలిసి పనిచేద్దాం, వ్యవస్థను గౌరవిద్దామన్నారు. గత సంవత్సరం అనుభవంతో, తేమ శాతం కొలిచే యంత్రాలు, రవాణా సదుపాయాలు, క్వాలిటీ గన్నీ బ్యాగులు ముందుగానే సిద్ధం చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు. సమస్య పరిష్కారానికి ఎప్పుడు సిద్ధంగా ఉండాలని, పని చేసే విధానం పారదర్శకంగా ఉండాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సీజన్‌లో 3013 రైతు సేవా కేంద్రాలు, 2061 పీపీసీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మొత్తం 10,700 సిబ్బందితో ధాన్యం సేకరణకు సిద్ధమవుతున్నట్టు మంత్రి తెలిపారు.

## హైదరాబాద్‌లోని పలు ఫారెక్స్ సంస్థల్లో ఈడీ తనిఖీలు

లేకుండా, బోగస్ పత్రాలతో ఈ సంస్థలు నిర్వహిస్తున్నట్లు సోదాల్లో తేలింది. కొన్ని ఫారెక్స్ సంస్థలు అక్రమంగా డబ్బు మార్పిడి వ్యాపారం చేస్తున్నట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. పలు సంస్థలు ఫెమా నిబంధనలను ఉల్లంఘించినట్లు ఈడీ పేర్కొంది. ఈ దాడుల్లో నకిలీ పత్రాలు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్‌లతో పాటు రూ. 11.99 లక్షల నగదు, రూ. 26.77 లక్షల విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ అధికారులు తెలిపారు.

## తెరుచుకున్న శబరిమల అయ్యప్ప ఆలయం- ద్వారపాలక విగ్రహాలకు తిరిగి బంగారు తాపడం

### ఆలయ పూజారులు, అధికారుల సమక్షంలో ప్రతిష్ఠ

కేరళలోని శబరిమల అయ్యప్పస్వామి దేవాలయంలోని ద్వారపాలక విగ్రహాలపై పూత పూసిన బంగారు-రాగి తాపడాలను తిరిగి ప్రతిష్ఠించారు. తులం మాసం సందర్భంగా ఆలయాన్ని ప్రారంభించిన క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సుమారు 14 బంగారు-రాగి తాపడాలను కేరళ హైకోర్టు ఆదేశాల మేరకు తీసుకువచ్చినట్లు తెలిపారు. చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్స్ సంస్థ నుంచి తిరిగి తీసుకువచ్చి ఆలయ పూజారులు, అధికారుల సమక్షంలో ప్రతిష్ఠించారు. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి దాదాపు గంట సమయం పట్టిందని అధికారులు తెలిపారు. బంగారు తాపడాలను రాతితో తయారైన విగ్రహాలపై మేకులతో బిగించినట్లు వివరించారు.

మరోవైపు తులం మాస పూజల కోసం శబరిమల అయ్యప్ప ఆలయాన్ని శుక్రవారం సాయంత్రం 5 గంటలకు తెరిచారు. అక్టోబర్ 17- 22 వరకు ఐదు రోజుల పాటు తెరవనున్నట్లు ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు (టీడీబీ) ప్రకటించింది. ఉదయాస్తమాన పూజ, పడిపూజ, కలశాభిషేకం, పుష్పాభిషేకం వంటి ఐదు రోజుల ప్రత్యేక ఆచారాల తర్వాత అక్టోబర్ 22న రాత్రి 10 గంటలకు మూసివేస్తామని వివరించింది. ఇప్పటికే దాదాపు 30,000 మంది భక్తులు అయ్యప్ప దర్శనానికి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అక్టోబర్ 22న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సైతం ఆలయాన్ని సందర్శించనున్నారు.అంతకుముందు ఈ బంగారం చోరీ కేసులో ప్రధాన నిందితుడు బెంగళూరు వ్యాపార వేత్త ఉన్నికృష్ణన్ పొట్టిని కేరళ హైకోర్టు ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం అరెస్టు చేసింది. గురువారం తిరువనంతపురంలోని క్రైమ్‌బ్రాంచ్ ఆఫీసులో ఉన్నికృష్ణన్ పొట్టీని విచారించిన సిట్, శుక్రవారం పులిమత్‌లోని ఆయన నివాసం నుంచి కస్టడీలోకి తీసుకుంది. తర్వాత పొట్టీని ఆస్పత్రికి తరలించిన సిట్ అధికారులు వైద్యపరీక్షలు నిర్వహించారు.

## రాష్ట్ర బందుకు బిజెపి పార్టీ మద్దతు ప్రకటించింది



తొలి సమయం శ్రీరంగాపూర్ అక్టోబర్ 17 భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు గారి ఆదేశాల మేరకు శ్రీరంగాపూర్ మండల భారతీయ జనతా పార్టీ బీసీ సంఘాల ఐక్యవేదిక కోరిక మీదకై బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి తక్షణమే స్థానిక ఎన్నికలు జరిపించడానికి రేపు బందుకు సంపూర్ణంగా మద్దతు తెలియడం జరిగింది ఇట్టి సమావేశానికి గాను ముఖ్య అతిథులుగా మండల ఇన్చార్జి జిల్లా ఉపాధ్యక్షులు, రాఘవేందర్ గౌడ్ గారు, మండల అధ్యక్షుడు నలవో తుల విష్ణువర్ధన్ నాయుడు, సీనియర్ నాయకులు రాములు యాదవ్, రాజు నరేష్ యాదవ్ మధు నాయుడు మండల ప్రధాన కార్యదర్శి సిట్టి రాజుల శివ ఎల్ల స్వామి పాల్గొనడం జరిగింది

## వనపర్తి శాసనసభ్యులుతూడిమేఘా రెడ్డిని తన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీరంగాపురం కాంగ్రెస్ కార్యకర్తలు



తొలి సమయం శ్రీరంగాపూర్ అక్టోబర్ 17 మెగా రెడ్డి సార్ శ్రీరంగ పూర్ అభివృద్ధి గురించి మాట్లాడుతూ శ్రీరంగాపురం టూరిజం మరియు ఐమాక్స్ లైట్లు రైతులు పంటలు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే కేంద్రం గురించి మరియు ఇంకా మరెన్నో సమస్యల గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి చర్ల శ్రీహరి రాజుమరియు పెబ్బేరు యుగంధర్ రెడ్డి కురుమయ్య మహేష్ అన్న సోప్పరి బీసన్న టైలర్ అంజి కాల మూర్తి వార్డ్ మెంబర్ అంజి మేకల నరేష్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది,

## ముంగిమడుగు సబ్ స్టేషన్ నీ సి.యం.డి. తనిఖీ



తొలి సమయం నర్సింహులపేట అక్టోబర్ 17 : నర్సింహులపేట మండలం ముంగిమడుగు గ్రామంలో ఈరోజు ఉదయం నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి %ఌూూ%, గారు ముంగిమడుగు 33/11 కెవి సబ్ స్టేషన్ను తనిఖీ చేశారు ఆటోమేషన్ "%ణూజ%,"డేటా ఆక్విజేషన్ అండ్ కంట్రోల్ "%=ఖీమీ%" రియల్ టైం ఫీడర్ మానిటరింగ్ సిస్టం పనులు జరుగుతున్న వాటిని %జవీణ% గారు పరిశీలించారు ,పనులను త్వరితగతిన పూర్తి చేసి %బాజూణూ% కు అనుసంధానం చేయాలని మహబూబాబాద్ సూపరంటెండింగ్ ఇంజనీర్ శ్రీ పి.విజేందర్ రెడ్డి గారిని మరియు శ్రీమతి డి.సునీత డివిజనల్ ఇంజనీరు కన్స్ట్రక్షన్ గారిని ఆదేశించారు. జిల్లాలో మిగిలిన 33/11 కెవి సబ్ స్టేషన్లలో కూడా ఆటోమేషన్ పనులను నవంబర్ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు ,33 కెవి ఇంటర్ లింక్ లైన్ల మిగిలిన ఏడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు ,నరసింహుల పేట సెక్షన్ కు సంబంధించిన స్టాఫ్ ఈ కార్యక్రమానికి హాజరైనారు వారితో సెక్షన్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు ,ఈమధ్య పిడుగులు పడి ట్రాన్స్ఫార్మర్లు ఎక్కువగా ఫెయిల్ అవుతున్నాయని , స్టాఫ్ పూర్తిస్థాయిలో లేరని ఉన్నవారితోనే సబ్స్టేషన్ డ్యూటీ మరియు ఆపరేషన్ పనులు చేస్తున్నామని స్టాఫ్ తెలియజేశారు. దానికి సి. యం.డి గారు స్పందిస్తూ ప్రతిచోట స్టాఫ్ ఖాళీలు ఉన్నాయని తొందరలోనే స్టాఫ్ కూడా వస్తారని 11 కేవీ లైన్లో లైటింగ్ అరెస్టర్స్ పెట్టి ట్రాన్స్ఫార్మర్లను కాలిపోకుండా చూడాలని నరసింహులపేట ఏఈ శ్రీ పాండు గారిని ఆదేశించారు ,స్టాఫ్ తో మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి ఆన్లైన్లోనే లైన్ క్లియరెన్స్ %బాజ% తీసుకొని భద్రత తప్పకుండా పాటించాలని ప్రమాదాలు జరగకుండా ప్రతి పని దగ్గర ఎర్తింగ్ చేసుకుని పని చేస్తే ప్రమాదాలు జీరో చేయవచ్చు అని స్టాఫ్ అందరికీ తెలిపారు. ప్రతి గ్రామంలో తిరిగి వినియోగదారులకు ఏమైన సమస్యలు ఉంటే వ్రాసుకుని ఏఈ గారికి తెలిపి ఆ సమస్యను త్వరితగతిన అయ్యేటట్లు చూడాలని ఆదేశించారు. ట్రాన్స్ఫార్మర్లపై ఎక్కువ లోడ్ ఉన్న అదనపు ట్రాన్స్ఫార్మర్లు వేయడం, లూజు లైన్ ఉన్న మధ్య పోలు వేయడం వ్యవసాయ రైతులకు త్వరిత గతిన సర్వీసులు ఇవ్వాలని సీ. యం.డీ గారు ఆదేశించారు ఈ కార్యక్రమంలో శ్రీ పి.విజేందర్ రెడ్డి %బాజు% గారు, శ్రీ బి. రవి డివిజనల్ ఇంజనీరు తొర్రూరు గారు, శ్రీమతి సునీత డి ఈ %వీ=ు% అండ్ కన్స్ట్రక్షన్ గారు, శ్రీ పాండు %ూజు% నరసింహుల పేట గారు మరియు సెక్షన్ స్టాఫ్ అందరు పాల్గొన్నారు.

## బీసీ బందుకు సేవాలాల్ సేన సంపూర్ణ మద్దతు



తొలి సమయం, పాల్వంచఅక్టోబర్, 17.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సుముచిత డిమాండ్. జర్పుల పరమేష్ నాయక్ సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు పాల్వంచ రాష్ట్రవ్యాప్తంగా 18న జరుగుతున్న బీసీ బందుకు సేవాలాల్ సేన సంపూర్ణ మద్దతు ప్రకటించింది. పరమేష్ నాయక్ మాట్లాడుతూ బీ.సీ. వర్గాల హక్కుల కోసం పోరాడుతున్న. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న. జాజుల శ్రీనివాస్ గౌడ్. ఆర్.కృష్ణయ్యల కృషిని అభినందించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ న్యాయమైనదేనని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై దృష్టి సారించి తగిన చర్యలు చేపట్టాలని పరమేష్ నాయక్ కోరారు. బీసీ సామాజిక. ఆర్థిక. సహజ అభివృద్ధి దేశ ప్రగతికి అవసరమని సేవాలాల్ సేన సామాజిక. న్యాయ. అభివృద్ధి. సమానత్వం కోసం అన్ని వెనుకబడిన వర్గాలతో ఐక్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జగదాంబ సేన వ్యవస్థాపక అధ్యక్షులు రాములు నాయక్. సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు బద్రు నాయక్. ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుశా నాయక్. బద్రి భాయ్ .లక్ష్మీబాయి గిరిజన సంఘ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# ఆగ్రో ఎకాలజీ వ్యవసాయ విధానాల మీద అవగాహన సదస్సు






తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 17 పెబ్బేరు మండలంలోనియూత్ ఫర్ యాక్షన్ వారి ఆధ్వర్యంలో కంచిరావుపల్లి రైతు వేదిక దగ్గర ఆగ్రో ఎకాలజీ వ్యవసాయ విధానాల మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ సహాయ సంచాలకులు (%ూణూ%) మున్నా గారు
కెవికె సైంటిస్ట్ రాజేందర్ రెడ్డి గారు మరియు డాక్టర్ భవాని గారు వెటర్నరీ డాక్టర్ విజయకుమార్ గారు జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ కృష్ణయ్య గారు పాల్గొనడం జరిగింది.. అలాగే యూత్ ఫర్ ఆక్షన్ ఆధ్వర్యంలో ఆగ్రో ఏకాదశి విధానంలో వ్యవసాయం చేస్తున్న యువ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్నా గారు మాట్లాడుతూ రాబోవు తరాలలో మనుషులు ఆరోగ్యంగా ఉండాలన్న భూమి ఆరోగ్యంగా ఉండాలన్న వ్యవసాయంలో మార్పులు చాలా అవసరం ఉన్నది దాని కోసం గ్రామాలలో యువకులను వ్యవసాయం చేసేలా ప్రోత్సహిస్తున్నా యూత్ ఫర్ యాక్షన్ వారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలుతెలియజేస్తున్నాను.మీలాంటియువరైతులందరూ కలిసి మీకున్న కొద్దిపాటి పొలంలోని అన్ని రకాల పంటలను పండించుకోవాలి ఒకే రకమైన పంటలు వేయడం వల్ల చాలా వరకు నష్టాలు వచ్చే ప్రమాదం ఉంది వాతావరణ మార్పులను తట్టుకునే శక్తి ఉండదు కనుక అన్ని రకాల పంటలు పండించడమే ముఖ్య ఉద్దేశంగా ఆగ్రో ఎకరాలజీ విధానాలను పాటించాల్సిన అవసరం ఉంది కనుక ఈ ఆగ్రో ఏ కాలేజ్ విధానంలో వ్యవసాయం చేస్తున్న యువ రైతులందరికీ ప్రభుత్వ పథకాలలో సబ్సిడీ రుణాలైనా సరే యాంత్రిక పరికరాలైన అందించే విషయంలో మొదటి ప్రాధాన్యత ఇస్తానని ప్రభుత్వం తరపున తెలియజేస్తున్నాను అని చెప్పడం జరిగింది. అనంతరం ఆగ్రో ఏ కాలేజీ విధానాలను వివరించే పుస్తకం టూల్ బుక్కును రిలీజ్ చేయడం జరిగింది.. కార్యక్రమంలోఅధికారులతోపాటు యూత్ పర్యాక్షన్ ప్రతినిధులు ఆర్ వెంకటేష్ ,రాంబాబు, సూర్యకళ తదితరులు పాల్గొనడం జరిగింది

## బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మోకాలడ్డుతున్న మోడీ.

- చట్టసభలు, తెలంగాణ ప్రజలు ఆమోదిస్తే కేంద్రానికి అభ్యంతరమేంటి.
- 42శాతం రిజర్వేషన్లపై రాజకీయం చేయొద్దు
- 18న జరిగే 'బంద్'కు సంపూర్ణంగా బలపరుస్తున్నాం



తొలి సమయం, ఆళ్లపల్లిఅక్టోబర్, 17. ఆళ్లపల్లి మండలం మర్కోడు గ్రామంలో ప్రజాసంఘాల నాయకులతో 18న జరిగే బంద్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉభయ సభలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించి గవర్నరుకు ఆమోదానికి పంపారని, ఈ బిల్లును ఆమోదించి ఆర్డినెన్సు ఇవ్వకుండా మోడీ ప్రభుత్వం తొక్కి పట్టిందని ఆరోపించారు. చట్టసభలు, అన్నివర్గాల ప్రజలు కూడా విస్తృతంగా మద్దతు తెలిపారని, ఇంత స్పష్టమైన ప్రజాభిప్రాయాన్ని కేంద్రం పట్టించుకోకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. బీసీ వర్గాలకు న్యాయం చేయడంలో మోడీ ప్రభుత్వం వెనుకడుగు వేస్తోందని, బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని అన్నారు. బీసీల అభ్యున్నతి దేశ ప్రగతికి కీలకమని ఆయన స్పష్టం చేశారు. 42 శాతం రిజర్వేషన్ల అంశంపై రాజకీయ లాభనష్టాల కోసం ఆటలు ఆడకూడదని హెచ్చరించారు. రిజర్వేషన్ల బిల్లునుచట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీల హక్కులను కాపాడే బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, బీసీల హక్కుల కోసం సిపిఐ మరింత బలమైన ఉద్యమాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలను రాజకీయంగా విభజించే కుట్రలను తిప్పికొడతామని హెచ్చరించారు. బిసి జేఏసీ తలపెట్టిన అక్టోబర్ 18 రాష్ట్రవ్యాప్త బంద్ను సిపిఐ సంపూర్ణంగా బలపరుస్తుందని ప్రకటించారు. బందులో అన్ని ప్రజాసంఘాలు, కార్మిక, రైతు, విద్యార్థి సంఘాలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి %ూఖ% రహీం, మండల నాయకులు రేసు వెంకన్న, వగలబోయిన రమేష్, తాళ్లపల్లి సాయన్న, తాళ్లపల్లి శ్రీను, రమేష్, మరియు గ్రామ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డ్ స్థాయి మెజార్టీ తో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం .





**మేకల మల్లి బాబు యాదవ్,చిత్తారు సింహాద్రి యాదవ్.**

**జూబ్లీహిల్స్ నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ నాయకులు.**

తొలి సమయం, ఖమ్మంఅక్టో బర్ , 17. నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి ఇంతకుముందు ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయి మెజారిటీతో గెలవడం ఖాయమని ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ ర్యాలీలో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు ఖమ్మం నుండి దాదాపు పది వాహనాలలో తరలి వెళ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహా సభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ నేటి నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన అభిమానులు ఓటర్లను, అశేష జనవాహిని ని చూస్తే గెలుపు ఇప్పుడే వచ్చినట్లుగా ఉన్నదని, వారి నాన్నగారైన శ్రీశైలం గారు ఈ ప్రాంతంలో వ్యాపార పరంగానే కాకుండా ప్రజలందరితో మమేకమై వారి సాధక బాధలలో పాలుపంచుకొని మంచి సంబంధాలు కలిగి ఉండడం, అంతేకాకుండా నవ యువ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల హృదయాలలో నుంచి పోయిన నవీన్ యాదవ్ గెలుపు ఎవరు ఆపలేరని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు వాగ్దానాలు ఇచ్చి మోసం చేసిందని, ఇన్నాళ్లు లేని కపట నాటకంతో బీసీ రిజర్వేషన్లు చేయాలని బీసీలకు హక్కు కల్పించాలని మోసపు మాటలతో అబద్ధ ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. 10 సంవత్సరాల పాటు పరిపాలించిన బి ఆర్ఎస్ వారికి బీసీ రిజర్వేషన్లు గుర్తుకు రాలేదని, గత ప్రభుత్వం చేసిన మోసాలు, మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణను నిలువునా దోచేసిన చరిత్ర బిఆర్ఎస్ కు ఉన్నదని, మళ్లీ వాళ్లు ఎలా ఓట్లు అడుగుతారని ఆరోపించారు. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి హయాంలో మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ముఖ్యంగా 200 యూనిట్లు లోపు ఉన్నవారికి ఫ్రీ కరెంట్ పథకం, మహిళా సోదరీమణులకు ఉచిత బస్సు సౌకర్యం, ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న కుటుంబాలకు రేషన్ కార్డులు మరియు నిరుపేదలైన లబ్ధిదారులకు రాజకీయాలు వర్గాలు అనే తేడా లేకుండా ఇండ్లకు ఐదు లక్షల రూపాయలను కూడా నేరుగా వారి ఖాతాలోకి జమ అయ్యేటట్లుగా, అవినీతికి ఆస్కారం లేకుండా ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని, నవీన్ యాదవ్ కు టికెట్ ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఎప్పటికైనా బీసీ, ఎస్సీ, ఎస్టీల పక్షపాతం అని మరొకసారి రుజువైందని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలోపుచ్చకాయల కృష్ణ, మల్లె బోయిన శ్రీనివాస్, దేగల ఉపేందర్, జోనబోయిన పాపయ్య పుట్ట ఉపేందర్, చింతల పెద్ద వెంకయ్య, మేకల లక్ష్మీనారాయణ, సత్తి వెంకన్న, మంద నాగేశ్వరావు, దేగల రాజు, వెంకటరెడ్డి,శివ , సత్తి వీరబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్ ను జయప్రదం చేయండి

తొలి సమయం నర్సింహులపేట అక్టోబర్ 17 : నర్సింహులపేట మండల కేంద్రంలో రేపు బంద్ కు సహకరించగలని,కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరావాలి అనిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్,రేపు జరగబోయే బీసీ బంద్ కు నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు , తెలుపుతూ బీసీ సమాజం హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమం న్యాయమైనది వారి గళం వినిపించేందుకు, సమాన హక్కులు సాధించేందుకు ప్రతీ ఒక్కరు ఈ బంద్ ను విజయవంతం చేయాలి.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వెనుకబడిన వర్గాల పక్షాన నిలుస్తుంది.సమాజంలో సమానత్వం, న్యాయం కోసం మనమందరం కలసి ఈ ఉద్యమానికి బలంగా అండగా నిలుద్దాం.

కాబట్టి వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రజలు అనుబంధ సంఘాల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు మరియు కార్మికులు మేధావి వర్గాలు అందరూ ఉదయం 10గంటలకు మండల కేంద్రంలో బారి ర్యాలీ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు జరుగును.. అందరూ పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నాను ..



## బీసీ ఉద్యమకారుల బంద్ కు కార్యక్రమాలకి సేవాలాల్ సేన సంఘం ఇల్లందు మండల అధ్యక్షులు రమేష్ పవార్ నాయక్ సంపూర్ణ మద్దతు తెలుపుతూ



తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 17.రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లును గవర్నర్, రాష్ట్రపతి ఆమోదించనీ వైఖరిని నిరసిస్తూ... %+.ా%. నంబర్ 9 ఆర్డినెన్సుపై రాష్ట్ర హైకోర్ట్ స్టే విధించడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని బీసీ సంఘాలు ఐక్యంగా అక్టోబర్ 18న రాష్ట్ర బంద్కు పిలుపు ఇచ్చాయి. అలానే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఆందోళనలకు పిలుపు ఇచ్చాయి. ఈ కార్యక్రమాలను సేవాలాల్ సేన ఇల్లందు మండల కమిటీ సంపూర్ణంగా బలపరుస్తూ మద్దతు నిస్తున్నది. భారత దేశ ఆర్థిక, రాజకీయ, సాంఘిక అసమానతల కారణంగా 1952లో రాజ్యాంగ నిర్మాణ కర్తలు రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరిచారు. ఏ మేరకు ఆయా వర్గాలకు సాంఘిక ఉపశమనం కొంత కలిగింది. ఉద్యోగాలలో, విద్యలో, రాజకీయ పదవులలో కొంత భాగం లభించింది. దానితో సామాజిక పొందికలో కొంత భాగం అయ్యారు. ఇది సామాజిక న్యాయ కోణంలో కొంత ఉపయోగం జరిగింది. అయితే దీనితోనే సంపూర్ణ సామాజిక న్యాయం జరగదు.అయితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు అందులోని మరింత వెనకనున్న వారికి సామాజిక న్యాయం జరగాలి. దానికి ఆయా జనాభా ప్రాతిపదికగా వర్గీకరణ జరిగి, అన్ని ఉపాధి, ఉద్యోగాలు, విద్యా, రాజకీయ పదవుల రంగాలలో తగిన భాగస్వామ్యం అందుకొగలగాలి.

42 శాతం రాజకీయ రిజర్వేషన్ కోసం బీసీ వర్గాలు ఐక్యంగా చేస్తున్న కార్యక్రమాలను బలపరచాలి.

## 69వ ఎస్ జి ఎఫ్ ఐ ఎంపిక క్రీడా పోటీలు



తొలి సమయం తొర్రూరు అక్టోబర్ 17 తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలో తొర్రూరు మండల విద్యాశాఖ అధికారి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. బుచ్చయ్య అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తోరూర్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించడం జరిగింది.వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆటలలో చదువులలో చురుకుగా ఉండాలని ఆటలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు బుచ్చయ్య మాట్లాడుతూ స్థానిక హనుమాన్ల రాజేందర్ ఝాన్సీ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సౌజన్యంతో పోటీలను నిర్వహించుకోవడం జరిగిందని వారి యొక్క సహకారాన్ని మర్చిపోలేము అని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండల విద్యాధికారి బుధారపు శ్రీనివాస్, దంతాలపల్లి మండల విద్యాధికారి శ్రీదేవి మరియు ఎస్ జి ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి సతీష్, జోనల్ సీనియర్ పిడి ప్రవీణ్ రెడ్డి,మండల కార్యదర్శి మల్లయ్య ట్రాస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమాన్ల దేవేందర్ రెడ్డి ట్రాస్మా జిల్లా బాధ్యులు రమేష్ గౌడ్ గ్రామ ప్రముఖులు నాగిరెడ్డి , పాఠశాల ఇంచార్జ్ తనుజ, పాఠశాల స్టాట్ సెక్రటరీ యాకూబ్ ఆలీ,ఉపేందర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, మూడు మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడాలను విజయవంతం చేయడం జరిగింది.

## బీసీ బంద్ ను జయప్రదం చేయండి!

### కేంద్రం మెడలు వంచుదాం బీసీల రాజ్యాధికారాన్ని సాధిద్దాం

### ఈరోజు దంతాలపల్లి మండల కేంద్రంలో బంద్ కు సహకరించండి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ఏఎంసి వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్



తొలి సమయం దంతాలపల్లి అక్టోబర్ 17: ఈరోజు జరగబోయే బీసీ బంద్ కు దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూగుత్ బట్టు నాయక్ పూర్తి మద్దతు తెలుపుతూ , కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని,బీసీ సమాజం హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమం న్యాయమైనదని ,వారి గళం వినిపించేందుకు, సమాన హక్కులు సాధించేందుకు ప్రతీ ఒక్కరు, ఈ బంద్ విజయవంతం చేయాలని.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వెనుకబడిన వర్గాల పక్షాన నిలుస్తుందని. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం మనమందరం కలసిఈ ఉద్యమానికి బలంగా అండగా నిలుద్దమని కాబట్టి వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రజలు అనుబంధ సంఘాల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు మరియు కార్మికులు మేధావి వర్గాలు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నాను అని తెలిపారు.

## కార్తీకమాస ఉత్సవాల బ్రోచర ను ఆవిష్కరించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



తొలి సమయం సుజాతనగర్ అక్టోబర్ 17 స్వయంభు శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం సుజాతనగర్ కార్తీక మాస ఉత్సవ కార్యక్రమాల బ్రోచర్ ను స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా గురువారం విడుదల చేశారు సోమేశ్వర స్వామికి కార్తీక మాసంలో ఘనంగా పూజలు నిర్వహించాలని సోమేశ్వర స్వామి వారి దీవెనలు అందుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష ఆలయ ఈవో హరిచంద్ర శేఖర్ ఆలయ అర్చకులు జనార్దన్ శర్మ సిపిఐ మండల కార్యదర్శి కోమారి హనుమంతరావు జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య దస్రు జిల్లా కౌన్సిల్ సభ్యులు జెక్కుల రాములు కంచర్ల జములయ్య ముక్కెర మురళి పొదిల శ్రీను మూడు గణేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు అందుబాటులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రలు ఏర్పాటు చేయాలి

### సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయిని రాజు.

తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 17. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్)మండల కమిటీల ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఇల్లందు వ్యవసాయ అధికారి ఏవో గారికి ఇల్లందు మండలంలో పోలారం .కొమరారం .మాణిక్యరం. రొంపేడు .చల్ల సముద్రం సూది మల్ల .ఈ 6.సెంటర్లలో మొక్కజొన్న గోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మధ్య దళారుల దోపిడీని అరికట్టాలని ప్రభుత్వం ప్రకటించిన 2400 రూపాయలతో పాటు బోనస్ లను కూడా చెల్లించాలని సమస్యలతో కూడిన మెమోరాండాన్ని ఏవో గారికి సమర్పించడం జరిగింది .

వ్యవసాయ అధికా(ఏ ఓ) గారు స్పందిస్తూ ఈ మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మీరు పేర్కొన్న విధంగా ఏర్పాటు చేయుటకు మేము ప్రతిపాదనలు పంపించామని పండగ తర్వాత కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని అప్పటివరకు మొక్కజొన్న



రైతులు మధ్య దళారులకు మోసపోకుండా ప్రభుత్వ కేంద్రాలలో అమ్మకాలు జరిగే విధంగా చూడండి అని వారు హామీ ఇవ్వడం జరిగింది కావున ఇల్లందు మండలంలో ఉన్న మొక్కజొన్న రైతులకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అఖిలభారత ఐక్య రైతుసంఘం (ఏఐయుకేఎస్)విజ్ఞప్తి చేస్తా ఉంది ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే మొక్కజొన్నలు విక్రయించుకోవాలని మధ్య దళారుల ఒత్తిడికి గురికాకుండా మోసపోకుండా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఇందులో భాగంగా వ్యాపారస్తులు రైతులపై



ఒత్తిడితో కొనుగోలు చేస్తే ప్రభుత్వం ప్రకటించిన 2400 కంటే తక్కువ చేస్తే ఆ రేటును కట్టిస్తామని హెచ్చరిస్తున్నాం

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఆర్ బోస్. డివిజన్ కమిటీ నాయకులు ఆవుల కిరణ్.కొమరారం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి బుర్ర రాఘవులు. అఖిలభారత ఐక్య రైతుసంఘం (ఏ ఐ యూ కె ఎస్) మండల అధ్యక్షులు జూకంటి గాంధీ అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల నాయకులు మోడంరాంబాబు అజ్మీర బిచ్చ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సిని ప్రకటించి,పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి

### ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లోని పండిట్,పీఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేయాలి.

### ఆశ్రమ పాఠశాలల డైలీ వేజెస్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

### టిటిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్

తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 17. రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని అన్ని ఆశ్రమ పాఠశాలల్లో గత 30 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు సేవలు అందిస్తున్న డైలీ వేజెస్ వర్కర్ల యొక్క న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి గత 36 రోజులుగా చేస్తున్న సమ్మెను విరమింప చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్)జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల రొంపేడులోని సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని,మద్దతును తెలిపి,సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ , రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఉద్యోగులకు రావలసిన పిఆర్సిని వెంటనే ప్రకటించాలని,పెండింగ్ డీఏలను విడుదల చేయాలని,ఈ కుబేర్ లో ఉన్న అన్ని రకాల పెండింగ్



బిల్లులను క్లియర్ చేయాలని,సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని,జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు వారి యొక్క స్థానికత ఆధారంగా బదిలీలు చేయాలని కోరారు.రాష్ట్రంలోని అన్ని ఆశ్రమ పాఠశాలలలో గత 30 సంవత్సరాలుగా అరకొర జీతాలతో పని చేస్తూ గిరిజన విద్యార్థిని విద్యార్థులకు సకాలంలో అన్ని సేవలు అందిస్తూ,పాఠశాలలు సజావుగా నడవడానికి నిరంతరం సేవలు అందిస్తున్న డైలీ వేజెస్ వర్కర్లను ఔట్సోర్సింగ్ వర్కర్లుగా మారుస్తూ వారి వేతనాన్ని తగ్గించడం సరైనది కాదని,వెంటనే ఔట్సోర్సింగ్ వర్కర్లుగా మారుస్తూ జారీ చేసిన జీవో 64 ను వెనక్కి తీసుకొని గతంలో మాదిరిగా వారికి ఇస్తున్న వేతనాలను చెల్లించాలని కోరారు.ప్రభుత్వానికి అందిస్తున్న సేవలకు గాను జీతాలను పెంచడం చూశాము,కానీ ఉన్న జీతాలను తగ్గించడం అనేది ఇప్పుడే చూస్తున్నామని,ఇది వారిని నిరుత్సాహపరచడమేనని,గతంలో ఎన్నడూ ఈ విధంగా చూడలేదని,రెగ్యులరైజ్ చేయమని డిమాండ్ చేస్తే ఈ విధంగా అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా మారుస్తూ జీతాలను తగ్గించడం సరైనది కాదని అన్నారు.వారికి ఇచ్చే జీతాలు కూడా సుమారు ఆరు నెలలుగా పెండింగ్లో ఉంటున్నాయని,తద్వారా వారికి వారి కుటుంబ పోషణ భారంగా మారుతున్నదని,ఆర్థికంగా వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న వర్కర్లందరిని డైలీ వేజెస్ వర్కర్లుగా గుర్తించి పాత వేతనాలను చెల్లించాలని,వారి సర్వీసును రెగ్యులరై చేసి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఏదో ఒక రోజు వారి యొక్క సర్వీసులు రెగ్యులరైజ్ అవుతాయనే ఆశతో ఇన్ని సంవత్సరాలుగా పనిచేస్తూ ఉంటే ఇప్పుడు వయసు మీద పడిన సమయంలో వారి సర్వీసును గుర్తించకుండా డైలీ వేజెస్ వర్కర్లను ఔట్సోర్సింగ్ వర్కర్లుగా మార్చడం న్యాయబద్ధమైనది కాదని అన్నారు.వర్కర్లు సమ్మెలో ఉండడంతో పాఠశాలల నిర్వహణలో ప్రధానోపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,పాఠశాలల పరిశుభ్రత,సకాలంలో భోజనాలు అందించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కావున వెంటనే వర్కర్ల న్యాయమైన డిమాండ్లన్నింటినీ పరిష్కరించి వారి సమ్మెను విరివింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.భాగ్య రావు,ఇల్లందు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. వెంకట్ రామ్,పి.సర్వేశ్వరరావు,రాష్ట్ర కౌన్సిలర్ పి.శ్రీనివాసరావు,జిల్లా కౌన్సిలర్ సిహెచ్.రమేష్, గుమ్మడి కవిత,మండల కమిటీ సభ్యులు టి.మాన్సింగ్,జి.కిషన్ పాల్గొన్నారు.

# రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడించిన తెలంగాణ ఐకెపి, వివో ఏ, లు సెర్ప్ ఉద్యోగులు



## తెలంగాణ ఐకెపి, వివో ఏ ల హామీలు నెరవేర్చని ప్రభుత్వం

తొలి సమయం హైదరాబాద్ డెస్క్ అక్టోబర్ 17:గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఐకెపి పరిధిలో పని చేయనున్న వివోఏలకు కనీసం వేతనం రూ"20,000 అమలు చేయడం మరియు వర్తింపజేయాలని, తెలంగాణ ఐకెపి, వివో ఏ, లు సేర్ప్ ఉద్యోగులు, రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ

తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఐకెపి పరిధిలో సుమారు 17,667 మంది పనిచేయుచేస్తున్నాము ఆర్థికంగా సామాజికంగా, బలోపేతం చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు క్షేత్రస్థాయిలో తెలియజేస్తూ చైతన్య పరుస్తున్నాము గత 20 సంవత్సరాలుగా వివోఏలుగా విధులు నిర్వహిస్తున్నాము తెలంగాణ



రాష్ట్ర ఏర్పడ్డ తర్వాత గత ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మాకు 20,000 రూపాయలు గౌరవ వేతనం ఇస్తామని ప్రగతి భవన్ సాక్షిగా అప్పటి ముఖ్యమంత్రి హామీలు ఇచ్చారే తప్ప ఆచరణలో పెట్టలేదు సమస్యలను

పరిష్కరించడంలో భాగంగా హెచ్ఆర్ పాలసీ సాధారణ మరియు ప్రమాద బీమా తో పాటు 58 జీవో సవరణ చేయాలనీ ప్రభుత్వం చొరవ చూపి మాకు తగినంత గౌరవ వేతనం

వివో ఏ లకు ప్రస్తుతం ఇస్తున్న 5000 రూపాయలు మరో 15 వేల రూపాయలు అదనంగా కలిపి 20,000 ఇవ్వాలనీ. వివోఏ లకు ఆరోగ్య భీమా మరియు మరణిస్తే 10 లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పించాలనీ. వివో ఏ లందరికీ హెచ్ ఆర్ ఉద్యోగ భద్ర కల్పించాలనీ . వివో ఏ అందరికి సెల్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలనీ. తెలంగాణ ఐకెపి జీవోల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వివోఏలకు న్యాయం చేయాలని డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిచ్చారు ఈ నేపథ్యంలో సచివాలయం వద్ద వివో ఏ లను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ,భద్రత రూపాయలు 20వేల జీతం ఇస్తామని హామీ ఇచ్చారన్న ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు,

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నాగుల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి జున్ను సత్యనారాయణ, పవన్,కేతావత్ శరత్ కుమార్, మేకల చంద్రశేఖర్, షేక్ షాహినా, చెరుకూరి పృథ్వీరాజ్, వెంకటేష్, భీమేష్, తాజుద్దీన్, తెలంగాణ ఐకెపి వివో ఏ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బేతోలు గ్రామంలో ఘనంగా ఉర్సు ఉత్సవం

తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 16: మహబూబాబాద్ మున్సిపాలిటీ అర్బన్ 6వ వార్డు బేతోలు గ్రామంలో ముస్లింలు అత్యంత భక్తి శ్రద్దలతో హజ్రత్ మహబూబ్ సుభాని దర్గా 12వ ఉర్సు సందర్భంగా ఖందిల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి వేట ముస్లింలు జరుపుకుంటారు. బేతోలు గ్రామంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల నుంచి 12వ చాదర్. సందల్. ఖందిల్. జెండాలను డీజేతో, డప్పు సప్పులతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లి గ్రామ శివారులో మహబూబ్ సుభాని దర్గాలో చాదర్. సందన్. ఖందిల్ ను జెండాలని ఉర్సు గుట్టపై తీసుకువచ్చి ప్రతిష్టించారు. శుక్రవారం హజ్రత్ మహబూబ్ సుభాని దర్గా ఉత్సవాలు గ్రామంలో ఉన్న ముస్లింలు మహబూబ్ సుభాని దర్గా వద్ద సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు (ఫాతిహా) యాటపోతులను తీసుకొని పోయి కందుర్లు చేసి మొక్కులు చెల్లించుకుటారు.



ఉర్సు సందర్భంగా గౌసియాపాక్ దర్గా వద్ద ఉన్న జెండా గద్దె వద్ద ప్రార్థనలు (ఫాతిహా) కార్యక్రమం నిర్వహించి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వద్ద పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఖందిల్ కమిటీ సభ్యులు షేక్ యూసుఫ్. షేక్ మస్తాన్. షేక్ మదర్. షేక్ ఖాదర్ బాబా. షేక్ జావిద్ (సదర్ సాబ్) షేక్ రహీం. షేక్ షరీఫ్. షేక్ ఇమామ్. షేక్ ఖాజా. షేక్ పాషా. షేక్ రఫీ. షేక్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది.

తొలి సమయం నర్సింహులపేట అక్టోబర్ 17 : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశాల మేరకు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు మద్దతుగా ఈ నెల 18న జరగబోయే రాష్ట్రవ్యాప్త బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుంది.

ఈ సందర్భంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డా. జాటోత్ రామచంద్రనాయక్ గారు మాట్లాడుతూ "డోర్నకల్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో రేపు జరగబోయే రాష్ట్ర బంద్ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చురుకుగా పాల్గొని, బీసీలకు న్యాయం



జరిగే విధంగా పార్టీ యొక్క అంకితభావాన్ని ప్రజలకు లతెలియజేయాలి" అని పిలుపునిచ్చారు.మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, టౌన్ అధ్యక్షులు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్ అధ్యక్షులు, మండల యూత్ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యువ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు అందరూ తమ మండల కేంద్రాల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొని, ఈ బంద్ విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# వనపర్తి లో చనిపోయిన జాతీయ పక్షికి పోస్టుమార్టం.

తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 17అంతరించిపోతున్న అడవులు

బాహ్యప్రదేశంలో సంచరిస్తున్న వన్యప్రాణులు.అడవులను కాపాడాలి అడవులోని వన్యప్రాణులను అడవి జంతువులను కాపాడే బాధ్యతను విస్మరిస్తున్న అటవీశాఖ ఉద్యోగుల వల్ల అడవులలో జీవించవలసిన వన్యప్రాణులు అడవి జంతువులు బాహ్య ప్రదేశాలలో సంచరిస్తూ గ్రామాలలో పట్టణాల్లోకి అడుగుపెడుతున్నాయి. దీనికి ప్రధాన కారణం అటవీశాఖ ఉద్యోగుల నిర్లక్ష్యమే కారణమని ప్రజలంటున్నారు. అడవులను కాపాడాల్సిన ఫారెస్ట్ అధికారులు మొక్కుబడిగా డ్యూటీలు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. వనపర్తి జిల్లాతో పాటు ముఖ్యంగా నాగర్కర్నూల్ నల్లమల్ల అటవీ ప్రాంతంలోని అచ్చంపేట, కొల్లాపూర్, ప్రాంతాలలో విస్తారంగా నల్లమల అడవి విస్తరించింది. వనపర్తి జిల్లా సమీపంలో ఈ మధ్యకాలంలో అడవులలో ప్రశాంతంగా జీవించవలసిన వన్యప్రాణులు. మొసల్లు, జాతీయ పక్షులు నెమల్లు, జింకలు, దుప్పిలు, గ్రామాలలోకి ప్రవేశిస్తున్నాయి. అడవి సంపదను రక్షించవలసిన అటవీశాఖ ఉద్యోగులు స్మగ్లర్లతో కుమ్మక్కై అడవులను నరికి వేస్తున్నారని అందువల్లనే అడవులు రోజురోజుకు అంతరించి పోతున్నాయని విమర్శలు వస్తున్నాయి. అడవులలో స్మగ్లర్లు వేటగాలుగా మారుతూ అడవి జంతువులను చంపుతున్న సందర్భాలు కూడా మనం చూస్తున్నాం. అటవీ శాఖలో కిందిస్థాయి వాచర్, బీట్ ఆఫీసర్ నుంచి మొదలుకుంటే సెక్షన్ ఆఫీసర్ ఆ తర్వాత జిల్లా ఫారెస్ట్ అధికారి, ఫారెస్ట్ రేంజర్, ఇంతమంది పనిచేసిన ప్రయోజనం శూన్యం. మరొక పక్క వాతావరణం లో పర్యావరణ కాలుష్యం మార్పులు అడవి జంతువులకు శాపంగా మారుతున్నాయి. అడవులలో అరుదైన జంతువులు జీవజాతులు కనుమరుగై పోతున్నాయి. అడవి సంరక్షణ రోజురోజుకు కనుమరుగై పోతుందని విమర్శలు వస్తున్నాయి. బాధ్యతలను విస్మరించి అటవీశాఖ ఉద్యోగులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వల్లనే అడవి అంతరించిపోవడం అడవి









జంతువులు గ్రామాల బాట పడుతున్నాయి. అడవులలో వన్యప్రాణుల కోసం ప్రతి ఐదు కిలోమీటర్ల ఒకచోట త్రాగునీటి కోసం తొట్లను ఏర్పాటు చేయవలసినప్పటికీ సంబంధిత అటవీశాఖ అడవులలో జంతువులకు తాగడానికి ఎక్కడ కూడా ఏర్పాట్లు చేయలేదని ప్రజలు అంటున్నారు.వనపర్తి జిల్లా పరిధిలోని గోపాల్ పేట మండలం రేమద్దుల, ఏదుట్ల గ్రామాల మధ్యన కురుమయ్య అనే రైతు వ్యవసాయ పొలంలో పంట పొలానికి పిచికారి చేసిన క్రిమిసంహారక మందు తిని మూడు జాతీయ పక్షులు నెమళ్లు అస్వసతకు గురైన విషయంపై సమాచారం తెలుసుకున్న వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సంబంధిత గోపాల్పేట ఎస్సై నరేష్ కు ఆదేశాలు జారీ చేసి వెంటనే అస్వసతకు గురైన మూడు నెమ్మలకు వనపర్తి ప్రభుత్వ పశు వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు అందించారు. ఆ తర్వాత వనపర్తి జిల్లా కేంద్రంలోని ఏకో పార్కులో జాతీయ పక్షులకు ప్రతినిత్యం ఎస్పీ పర్యవేక్షణలో వైద్య సేవలు అందించారు. అయినప్పటికీ సంబంధిత అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ తీవ్రంగా అస్వస్థకు గురైన నెమళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోవడం వల్ల చివరకు ఒక పొడవు లాంటి జాతీయ పక్షి నెమలి ప్రాణాలను జాతికి అంకితం చేసింది. మిగిలిన రెండు నెమ్మలను సంబంధిత అటవీశాఖ సెక్షన్ అధికారి అడవుల్లోకి వదిలిపెట్టారు. జాతీయ పక్షిగా పేరు పొందిన నెమళ్లకు జిల్లా ఎస్పీ జీవం పోసి ప్రాణాలు కాపాడి నప్పటికీ చివరకు ఒక నెమలి మృత్యువాత పడ్డ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ తీవ్ర ఆందోళనకు గురయ్యారు. చనిపోయిన జాతీయ పక్షికి వనపర్తి ప్రభుత్వ పశు వైద్యశాలలో సంబంధిత అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ సమక్షంలో పశు వైద్యశాల వైద్యులు మీరాజ్ అహ్మద్, సమక్షంలో శివ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం చేశారు. ఒకపక్క శాంతిభద్రతలు మరోపక్క ప్రజా సమస్యలు రాజకీయ నాయకుల సమస్యలతో పాటు అడవి జంతువులను చివరకు పోలీసులు కాపాడవలసిన దుస్థితి నెలకొన్నది. పోలీస్ శాఖలో హెూంగార్డ్ స్థాయిలో పనిచేస్తున్న వనపర్తి జిల్లా స్నేక్ సొసైటీ అధ్యక్షులు చీర్ల విష్ణుసాగర్ చేస్తున్న కృషి అడవి జంతువులను కాపాడడంలో ఆయన తమ వృత్తి ధర్మాన్ని కాపాడుకుంటూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లాలోని అనేక అడవి జంతువులను ప్రాణాలను కాపాడి అడవులలో వదిలిపెడుతున్నారు. బాధ్యత ఒకరిది అయితే పోలీసులకు కష్టాలు తప్పడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అటవీశాఖ ఉద్యోగులు తమ విధులకు బాధ్యతగా న్యాయం చేసి అభము శుభము తెలియని వన్నె ప్రాణులను మూగ జీవాలను విష సర్పాలను కాపాడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని జిల్లా ప్రజలు అంటున్నారు. తీవ్రంగా అస్వస్థతకు గురైన జాతీయ పక్షులు మూడు నెమళ్లకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ స్వయంగా చికిత్స చేయిస్తూ వాటి సంరక్షణ కోసం ప్రతినిత్యం ఎంతో కృషి చేసినప్పటికీ చివరకు అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక జాతీయ నెమ్మది ప్రాణాలను పోగొట్టుకొని జాతికి అంకితం చేయాలని ఒక కూత తో విజ్ఞప్తి చేస్తూ ప్రాణాలు వదిలిపెట్టిన ఘటన జిల్లాలో సంచలం లేపినప్పటికీ అందరి లోపల బాధను విచారని మిగిల్చి పోయింది.

# పిలిస్తే పలికిన నాయకుడు దివింగత మాగంటి.గోపీనాథ్. సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి.

బస్తీలను బాగుపరిచింది కె.సి.ఆర్. ముస్లీం మైనారిటీలు బి.ఆర్.ఎస్ పక్షం.పిలిస్తే పలికిన నాయకుడు దివింగత మాగంటి.గోపీనాథ్.సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి. మాజీ మంత్రివర్యులు. జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో మాగంటి.సునీత గెలుపు కోసం మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈరోజు రహ్మత్ నగర్ డివిజన్ బూతు నం.156,157 విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లిహిల్స్ నియోజకవర్గాన్ని మాగంటి.గోపీనాథ్ ఎంతో అభివృద్ధి చేశారని రోడ్లు,డ్రైనేజీలు,బస్తీ దవాఖానలు,బస్తీలలో నివసిస్తున్న పేద ప్రజలకు పట్టాలు ఇప్పించి ప్రజల గుండెల్లో నిలిచారని ప్రజలు నిండు మనసుతో సునితమ్మను ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.ముస్లిం మైనారిటీ సోదరులకు కె.సి.ఆర్ డబల్ బెడ్ రూమ్స్, సాధిఖానాలు,షాది ముబారక్, విదేశ విద్య బరోసా,రంజాన్ తోఫా ఇచ్చారని మైనారిటీ వర్గాలంతా కె.సి. ఆర్ వైపు స్పష్టతతో ఉన్నారని కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహంగా ఉన్నారని నిరంజన్ రెడ్డి అన్నారు చిరు వ్యాపారులను,మహిళలను గౌరవ మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కలసి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మాగంటి సునితమ్మ ఉప ఎన్నికల్లో విజయ కేతనం ఎగరేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.గౌరవ నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్, వెంకటేశ్వర రెడ్డి, నందిమల్ల. అశోక్,బోర్ల.భీమన్న,మధుసూదన్ రెడ్డి,దేవర్ల.నరసింహ, నవీన్ రెడ్డి, నాగమ్మ,







చిట్యాల.రాము, జోహెబ్ హుస్సేన్, సునీల్ వాల్మీకి, నిరంజన్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,రెవెల్లి.శ్రీనివాస్ రెడ్డి,చెన్నారం.మధుసూదన్ రెడ్డి,లాలూ పాతపల్లి గోవింద నాయుడు, స్థానిక నాయకులు ఉన్నారు.

# డోర్నకల్- గద్వాల కొత్త రైల్వే లైన్ కు సర్వే పూర్తి.

డోర్నకల్- గద్వాల కొత్త రైల్వే లైన్ కు సర్వే పూర్తి.

తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 17

ప్రత్యేక చొరవ చూపిన ఎంపీ డా. మల్లురవి గారికి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి. సికింద్రాబాద్ డివిజన్లోని డోర్నకల్ ,హైదరాబాద్ డివిజన్ లోని శ్రీరామ్ నగర్ మధ్య కొత్త లైన్ కు సంబంధించిన సర్వే పూర్తయినట్లు ఎమ్మెల్యే తెలిపారు.దీని ద్వారా గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ సింగరేణి కాలరీస్ నుండి థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు ముడి పదార్థాల సరఫరాకు ఈ లైను ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. డోర్నకల్ స్టేషన్ సికింద్రాబాద్ విజయవాడ లైన్ మరియు మద్రిపేట్ దక్షిణ మధ్య రైల్వే లో సూర్యాపేట, నల్గొండ, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, వనపర్తి, సికింద్రాబాద్, డోనా9 సమీపంలోని శ్రీరామ్నగర్ స్టేషన్ వరకు రైల్వే సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ రైలు మార్గం యొక్క సుమారు పొడవు 304 కిలోమీటర్లు



ఉండబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ నిర్మాణం పూర్తి సమయం సుమారు ఐదు సంవత్సరాలు పట్టవచ్చునని ఆయన తెలిపారు.ఈ లైన్ ప్రాంతీయ ప్రాంతాలను చేస్తూ తెలంగాణలోని నైరుతి భాగాన్ని ఈశాన్య ప్రాంతాలను అనుసంధించడంతో తెలంగాణ ప్రాంతంలో సామాజిక ఆర్థిక అభివృద్ధిని కూడా మెరుగు పడుతుందన్నారు.ఈ లైన్ సింగరేణి కాలరీస్ ల నుండి కర్ణాటకలోని విద్యుత్ ప్లాంట్లకు, రాయచూర్ టిపిఎస్ ఎమ్మారైస్ టిపిఎస్ లకు మధ్య దూరాన్ని తగ్గిస్తుందన్నారు. వనపర్తి పట్టణ గుండా వెళ్లే ఈ రైలు మార్గం ద్వారా ఈ ప్రాంతం సైతం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

## అంతర్జాతీయ పేదరిక నిర్మూలన డే





తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్ , 17.గవర్నమెంట్ ఎస్టి హాస్టల్ మున్సిపాలిటీ ఆఫీస్ పక్కనగల అంతర్జాతీయ పేదరిక నిర్మూలన సంస్థ డే సందర్భంగా ఇల్లందు కోర్ట్ జడ్జి గారు దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి మాట్లాడుతూ అందరూ సమానంగా చదువుకొని పేదరిక నిర్మూలనకు కృషి చేయాలని దానికి చదువే మార్గమని సూచించారు అందరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని మీ కుటుంబం అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని అని అన్నారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపల్లి ఉమామహేశ్వర రావు గారు న్యాయవాది పిరమిడ వెంకటేశ్వర్లు గారు వార్డెన్ సునీత గారు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి మరియు మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కు పాదం మోపుతున్న సుజాతనగర్ ఎస్సై రమాదేవి






సుజాతనగర్ తొలి సమయం అక్టోబర్ 17

గౌరవనీయులైన కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అన్ని మండలాల్లో గంజాయి డ్రగ్స్ ఇతర మాదక ద్రవ్యాల పై జరుగుతున్న చైతన్యం ప్రోగ్రాంలో భాగంగా ఈరోజు సుజాతనగర్ మండలంలోని అన్ని పాన్ షాపులు మరియు కిరాణా షాపులలో సుజాతనగర్ ఎస్సై రమాదేవి తన సిబ్బందితో సుజాతనగర్ సెంటర్లో తనిఖీలు నిర్వహించడం జరిగింది పాన్ షాపుల్లో గానీ కిరణా షాపుల్లో గాని నిషేధిత గంజాయి గాని గుట్కా గాని వేరే ఇతర అక్రమ మత్తు పదార్థాలను అమ్మినచో అట్టి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముఖ్యంగా యువత గంజాయి డ్రగ్స్ వంటి ఇతర మాదకద్రవ్యాల బారిన పడి తమ భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు గంజాయి డ్రగ్స్ ఇతర మాదకద్రవ్యాల గురించి ఏదైనా సమాచారం గురించి పోలీసు వారికి తెలియజేయాలని సుజాతనగర్ ఎస్ఐ రమాదేవి కోరారు.

**తెలంగాణ బంద్ ను జయప్రదం చేయండి..**




తొలి సమయం నర్సింహులపేట అక్టోబర్ 17 : నర్సింహులపేట మండల కేంద్రంలో బారాస కార్యకర్తలకు విజ్ఞప్తి, తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నటువంటి బలహీన వర్గాల (బీసీ) ప్రజలకు 42/% శాతం రిజర్వేషన్లు విద్యా ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ రేపు నా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే బంద్ కార్యక్రమంలో మన ప్రియతమ నాయకుడు,బడుగు వర్గాల ఆశాజ్యోతి మాజీ మంత్రివర్యులు మరియు డోర్నకల్ మాజీ శాసన సభ్యులు డి.ఎస్ రెడ్యానాయక్ గారి ఆదేశాల మేరకు నరసింహులపేట మండల బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు నరసింహులపేట మండల కేంద్రానికి చేరుకొని అధికసంఖ్యలో పాల్గొని బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి,

మైదం దేవేందర్ నరసింహులపేట మండల అధ్యక్షుడు,మండల ప్రధాన కార్యదర్శి కుంభం సుదీర్ రెడ్డి, గారు పిలుపునిచ్చారు ..

దిన పత్రిక
తొలి సమయం



# మహేంద్రజాలం చూడాల్సిందే!







తూర్పుకనుమల్లో అందాలు నెలకొన్న కొండలు మహేంద్రగిరులు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో పర్వత శ్రేణులపై ప్రకృతి ఎప్పుడూ పరవశిస్తూ ఉంటుంది. చెట్లు, చేమలతో పచ్చలపేరులా మెరిసిపోతున్న మహేంద్రగిరుల్లో.. అక్కడక్కడా వజ్రాలు పొదిగినట్టుగా అపురూప ఆలయాలు దర్శనమిస్తాయి. ముత్యాలు కుమ్మరించినట్టుగా నీటి చెలమలు కనిపిస్తాయి. ఈ గిరులకు ఏడాదంతా పర్యాటకుల తాకిడి ఉంటుంది. ముఖ్యంగా శివరాత్రి సందర్భంగా వేల మంది భక్తులు తరలి వస్తారు. ఇక్కడి పాండవుల ఆలయాలను సందర్శిస్తారు. ఆ చుట్టుపక్కల వాళ్లు ప్రతిష్ఠించిన మహాలింగాలను భక్తితో పూజిస్తారు. శ్రీకాకుళం జిల్లా మందస మండలం సింగుపురం సమీపంలో ఉంటాయి మహేంద్రగిరులు. సముద్ర మట్టానికి ఐదువేల అడుగుల ఎత్తులో ఉన్నాయివి. అరుదైన వృక్షసంపద వీటి సొంతం. వనవాసకాలంలో పాండవులు మహేంద్రగిరులపై కొంతకాలం గడిపారని చెబుతారు. ఆ సమయంలో ఒక్కొక్కరూ ఒక్కో మందిరాన్ని నిర్మించుకొన్నారని స్థానిక కథనం. అందుకు తగ్గట్టుగా ఇప్పుడు అక్కడ పాండవుల పేరిట ఆలయాలు కనిపిస్తాయి. ధర్మరాజు, కుంతీదేవి ఆలయాలు ఒక ప్రదేశంలో ఉండగా.. భీమసేనుడి ఆలయం ఎత్తయిన శిఖరంపై కనిపిస్తుంది. అక్కడికి కొంత దూరంలో అర్జునుడు, నకుల, సహాదేవుల ఆలయాలు ఉన్నాయి. వీటి పరిసర ప్రాంతాల్లో పాండవులు ప్రతిష్ఠించారని భావించే లింగాలు కనిపిస్తాయి. కాలప్రవాహంలో ఆలయాలన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. అయినా.. వాటి ప్రాశస్త్యం మాత్రం తగ్గలేదు. ఏటా శివరాత్రి సందర్భంగా మహేంద్రగిరులపై జరిగే ఉత్సవాలకు భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు వస్తుంటారు. పిల్లలు, పెద్దలు వ్యయప్రయాసలకోర్చి సాహసయాత్రకు పూనుకుంటారు. శివరాత్రికి ఒకరోజు ముందుగానే భక్తులంతా గిరులపైకి చేరుకుంటారు. పూజాసామగ్రి, మంచినీళ్లు, ఆహారం, పళ్లు అన్నీ వెంట తెచ్చుకుంటారు. శివరాత్రి ఉపవాస దీక్షలో ఉంటారు. భజనలతో రాత్రంతా జాగరణ చేస్తారు. మర్నాడు భోజనాలు చేసుకొని తిరుగు ప్రయాణం అవుతారు. శివరాత్రి సందర్భంగా జనంతో కిటకిటలాడే మహేంద్రగిరులు ఆ తర్వాత బోసిపోతాయి. సాహస యాత్రికులు మాత్రం తరచూ ఇక్కడికి వస్తుంటారు. ఇలా వెళ్లాలి.. మహేంద్రగిరుల యాత్రకు సాహసంతో పాటు ఓపిక కూడా ఉండాలి. ముందుగా శ్రీకాకుళం, ఇచ్ఛాపురం నుంచి బస్సుల్లో మందస మండలం సింగుపురం చేరుకోవాలి.

మహేంద్రగిరులకు సమీపంలో ఉన్న రైల్వే స్టేషన్ పలాస. ఇక్కడి నుంచి మందస మీదుగా సింగుపురం చేరుకోవచ్చు. బస్సులు, ఆటోలు అందుబాటులో ఉంటాయి. సింగుపురం నుంచి వాహనాల్లో.. చొంపాపురం మీదుగా ఆంధ్రా-ఒడిశా సరిహద్దు గ్రామమైన రాజబసకు వెళ్లాలి. ఆపై కాలినడక మొదలవుతుంది. దాదాపు 28 కిలోమీటర్లు నడవాల్సి ఉంటుంది.



# మమ్మీలను చూసొచ్చాం..!









గీజా పిరమిడ్‌లో... గ్రేట్ పిరమిడ్‌కు రెండు ద్వారాలు ఉన్నాయి. ఒకటి ఫారో చక్రవర్తి కోసమైతే, రెండోది ప్రజలకోసమట. సందర్శకులను ఒక ద్వారం నుంచే అనుమతిస్తున్నారు. లోపలకు వెళ్లి కింగ్స్ ఛాంబర్‌ను చూశాం. దీంట్లోనే కూఫూ తనకోసం నిర్మించుకున్న సమాధి ఉంది. ప్రస్తుతం నాలుగు పిరమిడ్లను మాత్రమే సందర్శకులకు అనుమతిస్తున్నారు. ఒక్కో పిరమిడ్ వెనక మూడు చిన్న పిరమిడ్లను రాణులకోసం నిర్మించారు. అవి చూశాక దగ్గర్లోనే ఉన్న వ్యాలీ ఆఫ్ నైలులోని స్ఫింక్స్ చూడ్డానికి వెళ్లాం. మనిషి మొహం, సింహం శరీరం గల పౌరాణిక రూపమే స్ఫింక్స్. ఒక సున్నపురాతి కొండనే ఆ విధంగా మలిచారట. ఆ ముఖం ఫారో కాఫ్రాది అని చెబుతారు. దీన్ని క్రీ.పూ. 2613-2494లో నిర్మించినట్లు తెలుస్తోంది.

తరవాత మజిలీ ఈజిప్టు మ్యూజియం... అందులో 1,20,000కి పైగా పురాతన వస్తువులూ 12 మమ్మీలూ ఉన్నాయి. దీన్ని 1902లో నిర్మించారట. 2011లో ఈజిప్టులో జరిగిన తిరుగుబాటులో కొన్ని విగ్రహాలనూ రెండు మమ్మీలనూ ఆందోళనకారులు ధ్వంసం చేశారట. ఇందులో ప్రధానంగా చూడదగ్గది టూటన్‌కామెన్ మమ్మీని ఉంచిన బంగారు శవపేటిక. ఇది ప్రపంచంలోకెల్లా ఖరీదైన శవపేటికగా పేరొందింది. అప్పట్లో ఆయన ముఖానికి 14 కిలోల బంగారు తొడుగు తొడిగారు. ఆయనకోసం చేయించిన బంగారు మంచం, కుర్చీ, నగలు కూడా అక్కడ ఉన్నాయి. తరవాతిరోజు కైరోలోని ఒక మార్కెట్‌ని సందర్శించాం. ఈజిప్షియన్లలో అత్యధికులు ముస్లింలే. ముఖ్య భాష అరబ్బీ. కైరోలో చాలావరకూ ఇండ్లకు ప్లాస్టరింగ్ చేయడం తక్కువ. అక్కడ వర్షపాతం చాలా తక్కువ. దాంతో ముందు మాత్రమే చేస్తారట.

**ఆస్వాన్ నగరంలో...**

మర్నాడు ఆస్వాన్ సిటీకి బయలుదేరాం. ఆస్వాన్‌లో ఆనకట్టను 'హై డ్యామ్' అని పిలుస్తారు. ఈ నిర్మాణంవల్ల లోతట్టు ప్రాంతం ముంపునకు గురైంది. అందులో ఆస్వాన్ ఆలయం, ఫిలై ఆలయం, ఆబుసింబల్ ముఖ్యమైనవి. అయితే యునెస్కో సహకారంతో వాటిని ఎత్తైన ప్రదేశాలకు తరలించారు. ఈ చుట్టుపక్కల న్యూబియన్ అనే పురాతన తెగ ఉన్న గ్రామం కూడా ముంపునకు గురయింది. వారి భాష న్యూబియన్. దీనికి లిపి లేదు. వారికి తప్ప ఎంత ప్రయత్నించినా వేరే ఎవరూ ఆ భాష నేర్చుకోలేరని తెలిపాడు గైడ్. వాళ్లను అత్యంత ప్రాచీన ఈజిప్షియన్లుగా చెప్పవచ్చు. మరబోటులో వెళ్లి ఫిలై ఆలయాన్ని సందర్శించాం. ఇందులోని దేవత పేరు ఐసిస్. ప్రాచీన ఈజిప్షియన్లు నిర్మించిన చిట్టచివరి ఆలయం ఇదేనట. దీన్ని వాళ్లు దేవతలుగా ఆరాధించే ఓజిరిస్, ఐసిస్‌లు పుట్టిన ప్రదేశంగా విశ్వసిస్తారు. కాలక్రమంలో క్రిస్టియన్లు దీన్ని చర్చిగానూ ఉపయోగించారు. పురాతన ఈజిప్షియన్లు తాము ఆరాధించే దేవతలని మానవరూపంలో కాకుండా జంతురూపంలోనే ఎక్కువగా పూజించేవారు. అందుకే ఆలయగోడలమీద ఎద్దు, గద్ద, నక్క, మొసలి రూపంలో మలిచిన విగ్రహాలన్నీ ఆ కోవకే చెందుతాయి. నైలునదిలో ఆస్వాన్ నుంచి లక్సర్‌కు పడవలో బయలుదేరాం. దారిలో పిరమిడ్లకోసం తవ్విన గ్రానైట్ క్వారీనీ, అసంపూర్తిగా వదిలేసిన ఓబిలిస్క్‌నీ చూశాం. ప్రాచీన ఈజిప్షియన్లు ఒంటిరాయి స్తంభాలను నిర్మించి వాటిమీద రాజుల గురించి చెక్కించేవారు. నైలునది దక్షిణం నుంచి ఉత్తరానికి 6,853 కిలోమీటర్లు ప్రవహించి, రెండు పాయలుగా చీలి మధ్యధరా సముద్రంలో కలుస్తుంది. ఈజిప్టు మొత్తం నైలునది మీదే ఆధారపడి ఉందంటే అతిశయోక్తి కాదు. అందుకే అక్కడివాళ్లంతా 'నో నైల్, నో ఈజిప్ట్' అంటుంటారు. ఎక్కడో చిన్న చిన్న పాయలుగా మొదలైన నైలు నది ఈజిప్టుకే వరప్రదాయని అని చెప్పవచ్చు. పడవలో సాయంత్రం ఆరు గంటలకు కొమాంబు ఆలయానికి చేరుకున్నాం. ఈ ఆలయాన్ని మొసళ్ల దేవతకోసం నిర్మించారు. 22 మొసళ్లనూ గుడ్లనూ మమ్మీలుగా చేసి ప్రదర్శిస్తున్నారు. మర్నాడు ఉదయం నాలుగు గంటలకు ఆబుసింబల్ దర్శించడానికి బయలుదేరాం. 300 కి.మీ. దూరం సహారా ఎడారిలోనే ప్రయాణం. దారిలో ఒక్క ఊరు కూడా కనబడదు. గొప్ప ఫారో చక్రవర్తిగా పేరొందిన రామ్‌సీస్ ఖీఖీ నిర్మించినదే ఆబుసింబల్ ఆలయం. ఆనకట్ట కారణంగా ముంపునకు గురవడంతో దీన్ని ఇక్కడకు తరలించారు. ఇది రెండు ఆలయాల సముదాయం. ఒకటి రామ్‌సీస్ కోసమైతే, రెండోది ఆయన భార్య నెఫెర్‌టారికోసం. ఇది ఒకటే రాతితో నిర్మించిన భారీ విగ్రహాల సముదాయం. ఆ అద్భుత శిల్పకళా సంపదను దర్శించి, తిరిగి ఓడ దగ్గరకు వచ్చేసరికి మధ్యాహ్నం రెండు గంటలయింది. అక్కడినుంచి ఓడలోనే ఎడ్ఫుకి చేరుకున్నాం. ఉదయం ఏడు గంటలకు గుర్రపుబగ్గీలో ఎడ్ఫు ఆలయానికి చేరుకున్నాం. గద్ద ముఖం, మనిషి శరీరంతో గల హోరస్ దేవతకు చెందిన ఆలయం ఇది. ఇక్కడి ఆలయాలన్నీ ముందు భాగం వెడల్పుగానూ ఎత్తుగానూ లోపలికి వెళ్లే కొద్దీ వెడల్పూ ఎత్తూ తగ్గుతూ ఉంటాయి. ఇక్కడ ఉన్న భారీ కుడ్యాలనూ స్తంభాలను చూస్తే ఔరా అనిపించక మానదు. గోడలమీద అప్పట్లోనే ఆపరేషన్లకు అవసరమైన వస్తు సామగ్రినీ కాన్పు సమయంలో తల్లిని కూర్చోబెట్టిన దృశ్యాలనూ చెక్కడం చూసి ఆశ్చర్యపోయాం. చివరి రోజు లక్సర్ పట్టణాన్ని సందర్శించాం. ఇది ఫారోల రాజధాని నగరం. ఇక్కడ ముఖ్యంగా చూడదగ్గవి నాలుగు. మార్చురీ టెంపుల్ ఆఫ్ హాట్సెప్సుట్, కార్నక్ టెంపుల్, వ్యాలీ ఆఫ్ కింగ్స్, లక్సర్ ఆలయాలు. హాట్సెప్సుట్ టెంపుల్ ఓ సూర్యదేవాలయం. ఈ ప్రదేశంలో దొరికిన శిథిలాలతో దీన్ని పునర్నిర్మించారు. ఇందులోని వర్ణచిత్రాలను చూసి ఆశ్చర్యపోవాల్సిందే. వేల సంవత్సరాలు గడిచినా ఎండకు ఎండినా రంగులు మాత్రం వెలసిపోలేదు. అక్కడి నుంచి వ్యాలీ ఆఫ్ కింగ్స్‌కు బయలుదేరాం.

**సమాధుల్లో మమ్మీలతో..!**

ఈజిప్టుని పాలించిన ఫారో చక్రవర్తులు మరణానంతర జీవితం ఉంటుందని విశ్వసించేవారు. అందుకోసమే భారీ యెత్తున పిరమిడ్లు నిర్మించుకున్నారు. క్రీ.పూ. 1069 నాటికి క్రమంగా వాటిమీద ఇష్టం తగ్గి, సమాధులు నిర్మించుకోవడం ప్రారంభించారు. పిరమిడ్‌లలో ఉంచిన మమ్మీలనూ సంపదలనూ దుండగులు కొల్లగొడుతుండటం కూడా ఒక కారణం కావచ్చు. దాంతో తమ సమాధులను భద్రంగా ఉండేందుకు ఈ వ్యాలీ ఆఫ్ కింగ్స్‌ను ఎన్నుకున్నారు. ఈ భూభాగమే సహజసిద్ధంగా ఏర్పడిన పిరమిడ్ ఆకారంలో ఉంటుంది. దాంతో తరవాతి కాలానికి చెందిన ఫారోలు తాము జీవించి ఉండగానే తమ అభిరుచికి అనుగుణంగా తమ సమాధులని ఇక్కడ తీర్చిదిద్దుకున్నారు. అలాంటివాటిల్లో టూటన్‌కామెన్ సమాధి ఒకటి. కైరో మ్యూజియంలోని మమ్మీలన్నీ ఇక్కడ బయటపడినవే. ప్రస్తుతం ఈ వ్యాలీలో కేవలం మూడింటిలోకే ప్రవేశం ఉంది. భూమిలోపలి పొరల్లో గుహలుగా తొలిచి మరీ వీటిని నిర్మించారు. అద్భుత కుడ్యచిత్రాలతో కూడిన టూటన్‌కామెన్ సమాధిలో అతని మమ్మీని సందర్శించాం. ఆ సమాధిలో అనేక వస్తువులతోబాటు బంగారు తొడుగూ టూటన్‌కామెన్ మమ్మీ బయటపడ్డాయట. మమ్మీనీ, చెక్క శవపేటికనీ ఇక్కడ సందర్శనకు ఉంచి మిగిలిన సంపదను కైరో మ్యూజియంకు తరలించారు. చివరగా లక్సర్ ఆలయానికి వెళ్లాం. ఇది 66 ఎకరాల్లో నిర్మించిన 132 భారీ స్తంభాల సముదాయం. ఇక్కడ రహదారికి ఇరువైపులా మానవశరీరం పొట్టేలు ముఖం కలిగిన విగ్రహాలున్నాయి. పిరమిడ్లతోబాటు ఈజిప్షియన్ల కళాసంపదనీ చూశామన్న తృప్తితో వెనుదిరిగాం.

# వానల్లో వెళ్తున్నారా..



**వానాకాలం విహారం మనసుకు ఆహ్లాదాన్నిస్తుంది. ప్రయాణంలో కొన్ని చికాకులు ఉన్నా.. చల్లటి వాతావరణం, పచ్చదనంతో పులకించే పుడమి, జలకళ సంతరించుకున్న నదీనదాలు ఇవన్నీ మాన్‌సూన్ పర్యాటకానికి కిక్ ఇచ్చేవే. వానకాలం ప్రయాణాల్లో ఈ జాగ్రత్తలు పాటిస్తే సాధారణ సమస్యల నుంచి సులభంగా బయటపడొచ్చు.**

వర్షాకాలం దోమల బెడద నుంచి తప్పించుకోవాలంటే రెప్పలెంట్ దగ్గరుంచుకోవాలి. రెప్పలెంట్ బాండ్స్ కూడా మార్కెట్‌లో లభిస్తున్నాయి. ఎక్కడపడితే అక్కడ నీళ్లు తాగడం మంచిది కాదు. మినరల్ వాటర్ తాగండి. అవకాశం ఉంటే నీటిని కాచి వడగట్టండి. రెయిన్ కోట్, గొడుగు వెంట తీసుకెళ్లండి. వర్షాకాలం విహారంలో ఎక్కువగా ఆకర్షించేవి చిరుతిళ్లు. చిరుజల్లుల వేళ.. వేడివేడిగా ఏది కనిపించినా తినకుండా ఉండలేం. శుభ్రత పాటించని ఫుడ్‌కోర్టుల జోలికి వెళ్లకపోవడం ఉత్తమం. దోమలు, ఈగలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చిరుతిళ్లు తింటే.. ఇన్‌ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది. వాతావరణ పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలి. వర్షపాతం వివరాలు, పర్యటించదలచిన ప్రాంతంలో పరిస్థితులు వీటి గురించి అంతర్జాలంలో సమాచారం సేకరించి అందుకు తగ్గట్టుగా ప్రయాణ ప్రణాళిక మార్చుకోవాలి.



# ఐస్‌కేఫ్.. కెవ్వుకేక!

ప్రకృతిలో చాలా అందాలున్నాయి. అద్భుతాలున్నాయి. కొన్నింటిని మనిషి సృష్టిస్తే కొన్నింటిని మాత్రం ప్రకృతి ఇచ్చింది. అలా ప్రకృతి ఇచ్చినవి ఎప్పటికీ అద్భుతంగానే ఉంటాయి. భారతదేశంలో ఉన్న ఏకైక ఐస్‌కేఫ్ ఇది. అయితే ప్రకృతిసిద్ధంగా లడఖ్‌లో ఉద్భవించింది. సముద్రమట్టానికి 14వేల అడుగుల ఎత్తులో ఉన్నది. మనాలి -లే హైవే ఈ కేఫ్ కనిపిస్తుంది. దీన్ని మానవులు సృష్టించలేదు. సహజ ప్రకృతి ప్రక్రియ ద్వారా వెలువడింది.



# కొత్త ప్రదేశానికి వెళ్తే ఎక్కడ తినాలో?

ఓ పట్టాన అర్థం కాదు. మంచి హోటల్ ఎక్కడుందో తెలియదు. ఇలాంటి సమయాల్లో చాలామంది ఆన్‌లైన్ రివ్యూలపై ఆధారపడుతుంటారు. ఈ రేటింగ్స్ ఎక్కువగా పర్యాటకులే ఇస్తుంటారు. సదరు రెస్టారెంట్‌కు వెళ్లినప్పుడు వాళ్లకు ఎదురైన అనుభవాన్ని బట్టి రివ్యూలు రాసేస్తుంటారు. అందుకే వాటిని గుడ్డిగా నమ్మెుద్దు. ఒక ప్రాంతంలో ఉన్న రెస్టారెంట్లు, ఆహార విషయాలు స్థానికులకు తెలిసినంతగా.. చుట్టపు చూపుగా వచ్చిన పర్యాటకులకు అంతగా తెలియకపోవచ్చు. అందుకే ఆన్‌లైన్ రివ్యూలు కాకుండా.. స్థానికుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని ఎక్కడ తినాలో నిర్ణయించుకోవాలి. స్థానిక రుచుల గురించి ఆరా తీయాలి..

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101